దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747


# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 23 | సంచిక : 151 | ది.17-8-2024 | విజయవాడ | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## ఢిల్లీకి చేరుకున్న సీఎం చంద్రబాబు





**న్యూఢిల్లీ , ఆగష్టు 16 (వార్తాప్రభ) :** రెండురోజులపాటు ఢిల్లీలో ముఖ్యమంత్రి పర్యటన. శుక్రవారం కేంద్రమంత్రి సీ.ఆర్.పాటిల్‌తో భేటీ అయ్యిన ముఖ్యమంత్రి చంద్రబాబు. అనంతరం పార్టీ ఎంపీలతో భేటీ అయ్యిన సీఎం చంద్రబాబు. శనివారం ప్రధాని, పలువురు కేంద్రమంత్రుల్ని కలవనున్న సీఎం చంద్రబాబు.

# రాష్ట్రంలో పెట్టుబడుల ఆకర్షణకు కృషి చేయండి

**● సీఎం చంద్రబాబుతో సీఐఐ ప్రతినిధుల భేటీ ● ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో టాటా గ్రూప్ చైర్మన్ చంద్రశేఖరన్ భేటీ ● నూతన పారిశ్రామిక విధానంపై చర్చ**



**వెలగపూడి,ఆగష్టు 16 (వార్తాప్రభ) :** ఏపీ సీఎం చంద్రబాబుతో టాటా గ్రూప్ ఛైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్ భేటీ అయ్యారు. అనంతరం భారత పరిశ్రమల సమాఖ్య ప్రతినిధుల బృందం ఆయనతో సమావేశమైంది. ప్రభుత్వం తీసుకురానున్న నూతన పారిశ్రామిక విధానంపై సీఐఐ ప్రతినిధులతో చంద్రబాబు చర్చించారు. రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమాలోచనలు చేశారు. వెలగపూడి సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్రంలో పట్టుబడుల అంశంపై చర్చ జరిగింది. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి, స్వర్ణాంధ్రప్రదేశ్- విజన్ 2047 రూపకల్పన అంశాలపై సమావేశంలో చర్చ. పారిశ్రామిక అభివృద్ధికి సూచనలు, సలహాలు ఇచ్చేందుకు, ప్రణాళికలు అందించేందుకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయనున్న రాష్ట్ర ప్రభుత్వం. దేశంలో పేరున్న పారిశ్రామిక వేత్తలు, ఆయా రంగాల నిపుణులతో ఏర్పాటు కానున్న టాస్క్ ఫోర్స్. సిఎం చైర్మన్ గా, టాటా గ్రూప్ చైర్మన్ చంద్రశేఖరన్ కో చైర్మన్ గా టాస్క్ ఫోర్స్ ఏర్పాటు. 2047 నాటికి ఎపిని నెంబర్ 1 స్టేట్ చేసే లక్ష్యంతో విజన్ 2047 రూపొందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం- దీనిలో భాగంగా పారిశ్రామికాభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై పనిచేయనున్న టాస్క్ ఫోర్స్. అమరావతిలో సిఐఐ భాగస్వామ్యంతో స్టేట్ ఆఫ్ సెంటర్ ఫర్ గ్లోబల్ లీడర్ షిప్ సంస్థ ఏర్పాటుకు నిర్ణయం. ఈ సంస్థ ఏర్పాటులో భాగస్వామికానున్న టాటా గ్రూప్. విశాఖలో టిసిఎస్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు, ఎపిలో ఎయిర్ ఇండియా, విస్తారా ఎయిర్ లైన్స్ విస్తరణ అంశాలపై టాటా గ్రూప్ చైర్మన్ తో చర్చించిన ముఖ్యమంత్రి. రాష్ట్రంలో సోలార్, టెలీకమ్యునికేషన్స్, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల ఏర్పాటుపై టాటా గ్రూప్ చైర్మన్ తో తో సిఎం చర్చించారు.

# ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అమీర్ అలీఖాన్ ప్రమాణం





**హైదరాబాద్, ఆగష్టు 16 (వార్తాప్రభ) :** తెజస అధ్యక్షుడు కోదండరామ్, అమీర్ అలీఖాన్ ఎమ్మెల్సీలుగా ప్రమాణ స్వీకారం చేశారు. వారితో మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ప్రమాణం చేయించారు. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అమీర్ అలీఖాన్ బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి, పొన్నం తదితరులు పాల్గొన్నారు. గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకంపై తెలంగాణ హైకోర్టు ఈ ఏడాది మార్చి 7వ తేదీన ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టు బుధవారం స్టే విధించింది. దాసోజు శ్రవణ్‌కుమార్, కుర్రా సత్యనారాయణలను గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నియమించాలంటూ గత భారాస ప్రభుత్వం 2023 జులైలో చేసిన సిఫార్సులను అప్పటి గవర్నర్ రద్దు చేయడం, తర్వాత వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఏడాది జనవరిలో ప్రొఫెసర్ కోదండరాం, ఆమెర్ అలీఖాన్‌లను ఆ ఎమ్మెల్సీ స్థానాల్లో నియమించడాన్ని హైకోర్టు కొట్టివేసిన సంగతి తెలిసిందే. దీనిపై సుప్రీంకోర్టు తాజాగా స్టే ఉత్తర్వులిచ్చింది. ఆ స్థానాల్లో కొత్తవారి నియామకాలను నిలిపివేయాలన్న పిటిషనర్ల విజ్ఞప్తిని తోసిపుచ్చింది. కొత్తవారి నియామకాలను ఆపలేమని పేర్కొంది.

# భూముల రికార్డులను సరిచేస్తాం..

**● రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పి సిసోడియా**

**విజయనగరం,ఆగష్టు 16 (వార్తాప్రభ) :** క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడు భూముల రికార్డుల్లో కొన్ని తేడాలను గుర్తించామని, వాటిని సరిచేయాలని ఆదేశాలు జారీ చేశామని రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పి సిసోడియా చెప్పారు. విజయనగరం జిల్లా పర్యటన సందర్భంగా, ఆయన కలెక్టరేట్‌లో మీడియాతో మాట్లాడారు. భూముల రికార్డులను పరిశీలించడానికి, రైతులు, ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి రోజుకో జిల్లా చొప్పున పర్యటిస్తున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా విజయనగరం జిల్లాలో భోగాపురం మండలం పోలిపల్లి, బసవపాలెం గ్రామాలను సందర్శించామని, ఎఫ్‌సిఓ, పాత అంగల్, 22 ఏ జాబితాలను పరిశీలించామని చెప్పారు. కొన్ని రికార్డుల్లో, భూముల వర్గీకరణలో గుర్తించిన తేడాలను సరిచేయమని ఆదేశాలను జారీ చేశామని తెలిపారు. జిల్లాలో సుమారు 5,700 ఎకరాలను ఫ్రీహోల్డ్ చేయడం జరిగిందని, దానిలో 191 ఎకరాలు వరకు రిజిస్ట్రేషన్లు కూడా పూర్తయ్యాయని తెలిపారు. నిబంధనల ప్రకారం ఫ్రీహోల్డ్ జరిగిందా లేదా?, రిజిస్ట్రేషన్లు సక్రమంగా జరిగాయా? లేదా అన్నది కూడా పరిశీలించామని తెలిపారు. భూ సమస్యలకు సంబంధించి ప్రజలనుంచి సుమారు 80 వినతులను స్వీకరించామని, వాటన్నిటినీ పరిశీలించి, తగిన చర్యలు తీసుకుంటామని సిసోడియా తెలిపారు. మీడియా సమావేశంలో కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్, జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్ పాల్గొన్నారు.



# టాటా గ్రూప్ చైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్ తో మంత్రి లోకేష్ భేటీ!

**● ఐటి, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్, ఫుడ్ ప్రాసెసింగ్, రెన్యువబుల్ ఎనర్జీ రంగాల్లో పెట్టుబడులకు ఆహ్వానం ● ఎయిర్ పోర్టు వరకూ వెళ్లి చంద్రశేఖరన్ కు వీడ్కోలు పలికిన మంత్రి లోకేష్**



**అమరావతి,ఆగష్టు 16 (వార్తాప్రభ) :** టాటా గ్రూప్ చైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్ తో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ముఖ్యమంత్రిని కలిసేందుకు సచివాలయం వచ్చిన చంద్రశేఖర్ తో లోకేష్ ప్రత్యేకంగా సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడులకు గల అవకాశాలు, ప్రోత్సాహకాలను ఆయనకు వివరించారు. ముఖ్యంగా ఐటి, ఎలక్ట్రానిక్స్, ఫుడ్ ప్రాసెసింగ్, ఆటోమొబైల్, రెన్యువబుల్ ఎనర్జీ, టెలికమ్యూనికేషన్స్, కెమికల్ మ్యానుఫ్యాక్చరింగ్, ఆహార ఉత్పత్తుల రంగాల్లో అభివృద్ధి సాధించడానికి అవసరమైన అన్నివనరులు ఉన్నాయని, ఈ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని కోరారు. రాష్ట్రంలో రాబోయే అయిదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నది తమ ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకు సహకరించే అన్నిరకాల పరిశ్రమలకు తాము మెరుగైన ప్రోత్సాహకాలు అందజేస్తామని చెప్పారు. చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వేగంగా అభివృద్ధి దిశగా పయనిస్తోందని, ఇందుకు మీ వంతు సహాయ, సహకారాలు అందించాల్సిందిగా లోకేష్ కోరారు. మంత్రి ప్రతిపాదనలపై చంద్రశేఖరన్ స్పందిస్తూ ఎపిలో పెట్టుబడులకు తాము సుముఖంగా ఉన్నామని, పూర్తిస్థాయి ప్రతిపాదనలతో మరోమారు కలుస్తామని తెలిపారు. ముఖ్యమంత్రితో చంద్రశేఖరన్ సమావేశం అయిన అనంతరం గన్నవరం ఎయిర్ పోర్టు వరకు వెళ్లి చంద్రశేఖరన్ కు మంత్రి లోకేష్ వీడ్కోలు పలికారు.

# 19 నుండి ఇంజనీరింగ్ తుది, మూడో దశ ప్రవేశాల ప్రక్రియ

**● నోటిఫికేషన్ విడుదల చేసిన కన్వీనర్ గణేష్ కుమార్**

**విజయవాడ, ఆగష్టు 16 (వార్తాప్రభ) :** ఇంజనీరింగ్ ప్రవేశాల కోసం నిర్దేశించిన ఎపి ఈఎపిసెట్ 2024 తుది, మూడో దశ అడ్మిషన్ల ప్రక్రియ ఆగష్టు 19 ప్రారంభం అవుతుందని సాంకేతిక విద్యా శాఖ సంచాలకులు, ప్రవేశాల కన్వీనర్ గణేష్ కుమార్ తెలిపారు. ఆన్ లైన్ లో రిజిస్ట్రేషన్, ప్రాసెసింగ్ ఫీజు చెల్లింపు ప్రక్రియను విద్యార్థులు ఆగష్టు 19 నుండి ఆగష్టు 21 లోపు పూర్తి చేయవలసి ఉంటుందన్నారు. ఆగష్టు 19 నుండి ఆగష్టు 22 వరకు సర్టిఫికేట్ల వెరిఫికేషన్ ఉంటుందని, ఆగష్టు 20 నుండి 22 వరకు 3 రోజుల పాటు ఆప్షన్ల ఎంపిక పూర్తి చేసుకోవాలని కన్వీనర్ స్పష్టం చేసారు. ఐచ్ఛికాల మార్పుకు ఆగష్టు 23వ తేదీ నిర్దేశించామన్నారు. 26వతేదీన సీట్ల కేటాయింపును పూర్తి చేస్తామని తెలిపారు. సెల్ఫ్ జాయినింగ్, కళాశాలలో రిపోర్టింగ్ కోసం ఆగష్టు 26 నుండి ఆగష్టు 30 వరకు ఐదు రోజుల పాటు అవకాశం ఉంటుందన్నారు. ఇప్పటికే జులై 19వ తేదీ నుండి తరగతులు ప్రారంభం అయ్యాయని కన్వీనర్ వివరించారు. విద్యార్థులు ఐచ్ఛికాల ఎంపిక సందర్భంలో ఓటీపీలను ఇతరులకు ఇవ్వవద్దని, అది సమస్యలకు దారి తీస్తుందని సాంకేతిక విద్యా శాఖ సంచాలకులు గణేష్ కుమార్ హెచ్చరించారు.

# ప్రజలకు సంతృప్తికర స్థాయిలో వైద్య సేవలు అందించేలా ఆసుపత్రుల ప్రక్షాళన

**● ప్రభుత్వ సర్వజన ఆసుపత్రుల్లో మెరుగైన సేవలకై 30 అంశాల కార్యాచరణ ప్రణాళిక అమలు ● దశల వారీగా స్వల్ప, మధ్య, దీరకాలిక ప్రణాళికలు అమలు చేసేందుకు చర్యలు ● ఎన్టీఆర్ వైద్య సేవల్లో ఎటు వంటి అంతరాయం ఉండబోదు, ఇప్పటికే రూ.200 కోట్లు చెల్లించాం మరో రూ.300 కోట్లు త్వరలో చెల్లిస్తాం ● గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవకవతకలపై లోతుగా దర్యాప్తు కొనసాగుతోంది ● రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమం & వైద్య విద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్**



**అమరావతి, ఆగష్టు 16 (వార్తాప్రభ) :** ప్రజలకు సంతృప్తికర స్థాయిలో మెరుగైన వైద్య సేవలు అందించేలా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రుల ప్రక్షాళనకు చర్యలు చేపడుతున్నామని రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రభుత్వ సర్వజన ఆస్పత్రుల పనితీరు మెరుగుకై 30 అంశాల కార్యాచరణ ప్రణాళికను స్వల్ప, మధ్య మరియు దీర కాలిక ప్రాదిపదికన అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రిన్సిపాళ్లు, జిజిహెచ్ల సూపరింటెండెంట్లు మరియు ఇతర ఆసుపత్రుల ప్రతినిధులతో మేథోమదన కార్యక్రమాన్ని ఇటీవల నిర్వహించి పటిష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించడమైం దన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రల్లో పారిశుధ్య కార్యక్రమాలను మెరుగు పర్చి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడం, ఓపీ సేవల్లో ఎటు వంటి అవాంతరాలు లేకుండా చూడటం, రోగులకు సహకరించేందుకు హెల్త్ డెస్కులు ఏర్పాటు చేయ డం, వైద్యులు, రోగనిర్ధారణ పరికరాలు, యంత్రాల పనితీరును పర్యవేక్షించడం, అవసరమైన వైద్య పరికరాలు సమకూర్చడం, వైద్యాధికారులు, సిబ్బంది కొరత నివారణకై ఖాళీ పోస్టులను భర్తీ చేయడం, సూపర్ స్పెషాలిటీ సేవలతో పాటు అధునాతన శస్త్ర చికిత్సలు, అవయవ మార్పిడి చికిత్సలు అన్ని ప్రభుత్వ ఆసుపత్రల్లో అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 11 వేల వైద్యాధికారుల సేవలు అవసరం ఉండగా, ప్రస్తుతం 3,100 వైద్యాధికారుల కొరత ఉందని, ఆ కొరత నివారణకు ఖాళీ పోస్టుల భర్తీకి తగు చర్యలు తీసుకుంటు న్నామన్నారు. మూడు నుండి ఆరు మాసాల కాల వ్యవధిలో స్వల్పకాలిక ప్రణాళికను, ఏడాది వ్యవధిలో మధ్య కాలిక ప్రణాళికను అమలు చేయడంతో పాటు దీరకాలిక ప్రణాళిక అమల్లో భాగంగా సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు. స్వల్పకాలిక ప్రణాళిక అమల్లో భాగంగా ఆసుపత్రుల ప్రాంగణాలను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దడం, టాయిలెట్ల, బయో-మెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ను పటిష్టంగా నిర్వహించడం, స్ట్రెచర్లు, వీల్‌చైర్లు, మహాప్రస్థానం వాహనాలు అవసరం మేరకు సమకూర్చుకోవడం, మగ నర్సింగ్ ఆర్డర్లీ (ఎంఎన్‌ఓ)లు, మహిళా నర్సింగ్ ఆర్డర్లీ (ఎఫ్ఎన్‌ఓ)లు, ల్యాబ్ మరియు ఇతర సాంకేతిక నిపుణుల కొరతను నివారించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. సీనియర్లు/స్పెషలిస్ట్ వైద్యులు తప్పనిసరిగా ఓపి విధులకు హాజరయ్యేలా చూడటం, టెస్టుల రిపోర్టు వివరాలు ఎస్.ఎం.ఎస్. ద్వారా రోగులకు తెలియజేయడం, ఆసుపత్రుల్లో అవినీతిని నియంత్రించేందుకై '104' కి కాల్ చేసి ఫిర్యాదు చేసేలా ప్రోత్సహించడం మరియు '108' సర్వీస్ సిబ్బంది మరియు క్యాజువాలిటీ వైద్యుల బృందం మధ్య సమర్థవంతమైన సమన్వయం ఉండేలా తగు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు.

**ఎన్టీఆర్ వైద్య సేవల్లో ఎటు వంటి అంతరాయం ఉండదు..**

పాత్రికేయులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెపుతూ ఎన్టీఆర్ వైద్య సేవల్లో ఎటు వంటి అంతరాయం ఉండబోదన్నారు. ఆసుపత్రులకు చెల్లించాల్సిన బకాయిలు చెల్లింపునకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిస్తున్నదన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి విడతలో రూ.162 కోట్లు, రెండో విడతలో నేడు రూ.200 కోట్లు ఇవ్వడం జరిగిందని, మరో వారం రోజుల్లో రూ.300 కోట్లు ఇస్తున్నామన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఏపీ స్పెషాలిటీ ఆసుపత్రుల అసోషియేషన్ దాదాపు 13 సార్లు నోటీసుల ఇచ్చినా సరే స్పదించలేదని, కానీ తమ ప్రభుత్వానికి ఒక సారి నోటీసు ఇచ్చిన వెంటనే స్పందిస్తూ ఆయా ప్రతినిధులతో పలు మార్లు చర్చలు జరిపి ఇప్పటి వరకూ దాదాపు రూ.662 కోట్లు చెల్లించేందుకు చర్యలు చేపట్టడమైందన్నారు. ఈ పథకం క్రింద ఇప్పటి వరకూ దాదాపు రూ.2,100 కోట్లు పెండింగ్ బకాయిలు చెల్లించాల్సి ఉందని, మరో రూ.400 కోట్లు అప్ లోడ్ చేయాల్సి ఉందన్నారు. మొత్తం మీద దాదాపు రూ.2,500 కోట్లు బకాయిలు ఉన్నాయని, వాటిలో ఇప్పటికే 35 శాతం మేర బకాయిలు చెల్లించడం జరిగిందన్నారు. అసోషియేషన్ ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు ప్రతి నెలా వారికి చెల్లింపులు చేసే విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి తగు చర్యలు తీసుకోనున్నామని మంత్రి తెలిపారు.

# అన్నార్తుల ఆకలి నింపడమే అన్న క్యాంటిన్ల ఏర్పాటు లక్ష్యం

**● రాష్ట్ర గృహ నిర్మాణ.సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి ● అన్న క్యాంటిన్ లో అల్పాహారాన్ని ప్రజలకు వడ్డించి, వారితో కలిసి భుజించిన మంత్రి పార్థసారధి**



**ఏలూరు/నూజివీడు,ఆగష్టు 16 (వార్తాప్రభ) :** అన్నార్తుల ఆకలి నింపడమే 'అన్న క్యాంటిన్ల' ఏర్పాటు లక్ష్యమని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. నూజివీడు పట్టణంలోని రామాయమ్మారావు పేటలో 'అన్న క్యాంటిన్ ' ను మంత్రి కొలుసు పార్థసారథి శుక్రవారం ప్రారంభించారు. ప్రజలకు దగ్గరుండి అల్పాహారాన్ని అందించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ కార్మికులు, ప్రజలు ఎన్నో పనులమీద పట్టణాలకు వస్తుంటారని, అల్పాహారం, భోజనానికి వందల రూపాయలు ఖర్చు అవుతుంటాయన్నారు. అలాంటి పేదలకు 5 రూపాయలకే కడుపునిండా భోజనం అందించాలన్నది ప్రభుత్వ ఉద్దేశ్యమన్నారు. ప్రజలను సంతోషపరిచేలా వారి ఆకాంక్షలకు అనుగుణంగా సుపరిపాలన అందించడం కూటమి ప్రభుత్వం బాధ్యతన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ, పారిశ్రామిక అభివృద్ధితోపాటు అన్ని రంగాలను అభివృద్ధి బాట పట్టించి, యువతకు, రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తు అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ఇచ్చిన హామీలలో ప్రధానమైన 5 హామీలకు సంతకాలు చేశారన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల మందికి ప్రతీ నెలా ఒకటవ తేదీ ఉదయం 6 గంటలకే వారి ఇంటివద్దే అందిస్తున్నామన్నారు. వృద్దులు, వితంతువులకు 3 వేల నుండి 4వేల రూపాయలకు పెంచడంతోపాటు 3 నెలల బకాయిలతో కలిపి 7 వేల రూపాయలను ఒకేసారి చెల్లించామన్నారు. దివ్యంగులకు 3 వేల నుండి 6 రూపాయలకు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారికి 5 వేల నుండి 10 వేల రూపాయలకు పెన్షన్ పెంచామన్నారు. 16 వేల 700 పోస్టులతో మెగా డీఎస్సీ కి నోటిఫికేషన్ విడుదల చేశామన్నారు. పారిశ్రామికరంగంలో నైపుణ్యం కలిగిన వారికి డిమాండ్ ఉందని, అందుకే యువతకు అభిరుచి కలిగిన రంగంలో నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ కేంద్రాలను ఏర్పాటుచేస్తున్నామన్నారు. నిరుపేదల ఆకలిని తీర్చేందుకు అన్న క్యాంటిన్లను ఆగష్టు,15వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంబిస్తున్నారన్నారు. స్థానిక సంస్థల నిధులను వారి అనుమతి లేకుండా, వారికి తెలియకుండా పూర్తిగా మళ్లించిన ఘనత గత ప్రభుత్వానిదన్నారు. గత ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసం, రాష్ట్రానికి చేసిన నష్టాన్ని ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత కూటమి నేతలకు ఉందన్నారు. అన్ని రంగాలలో నష్టపోయిన రాష్ట్రాన్ని అభివృద్ధి గాడిలో పెట్టేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని మంత్రి పార్థసారథి చెప్పారు. అనంతరం అన్న క్యాంటీన్లో అల్పాహారాన్ని మంత్రి ప్రజలతో కలిసి రుచి చూసి, సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి, డిఈ లక్ష్మి నారాయణ, వార్డ్ కౌన్సిలర్ చెరుకూరి దుర్గా ప్రసాద్, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న మంత్రి కొల్లు రవీంద్ర

**● అత్యంత బిజీ షెడ్యూల్లోనూ గుంటూరు వరకు వెళ్లి పరామర్శ ● క్యాన్సర్ చికిత్స పొందుతున్న వ్యక్తిగత గన్ మెన్ తండ్రి వైద్యానికి భరోసా**



**విజయవాడ,ఆగష్టు 16 (వార్తాప్రభ) :** బిజీ షెడ్యూల్ మధ్య కూడా తన మానవతా దృక్పథాన్ని చాటుకుని మనసున్న మనిషి అనిపించుకున్నారు రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లురవీంద్ర. తన వ్యక్తిగత గన్ మెన్ వినోద్ తండ్రి క్యాన్సర్‌తో బాధపడుతూ గుంటూరు ఒమేగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న మంత్రి కొల్లు రవీంద్ర ఆస్పత్రికి వెళ్లి మరీ పరామర్శించారు. ఏ విధమైన సహకారం కావాలన్నా అందిస్తానని భరోసా ఇచ్చారు. ఉదయం అన్న క్యాంటీన్ ప్రారంభంలో పాల్గొన్నారు. పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా అందరికీ దగ్గరుండి వడ్డించి, వారి ఆకలి తీర్చారు. పలువురు పిల్లలకు ముద్ద కలిపి తినిపించారు. అనంతరం సర్దార్ గౌతు లచ్చన్న జయంతి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ లో పాల్గొన్నారు. అయినప్పటికీ తన సిబ్బంది విషయంలో తాను చూపించే ప్రేమాభిమానాలకు కొలమానంగా ఈ ఘటన నిలిచింది. సాక్ష్యాత్తు రాష్ట్రానికి మంత్రిగా ఉన్న వ్యక్తి ఒక సామాన్య భద్రతా సిబ్బంది దగ్గరకు వచ్చి భరోసా ఇవ్వడం ఆశ్చర్యాన్ని కలిగించింది. సదరు భద్రతా సిబ్బంది కూడా మంత్రి వచ్చి పరామర్శించడం, భరోసా కల్పించడం చూసి ఆశ్చర్యంతో మాట రాకుండా పోయిందని వాపోయారు.

## వార్తాప్రభ - పంచాంగం

**17-8-2024 శనివారం**

శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్షఋతువు, జ్యేష్ఠమాసం, కృష్ణపక్షం. ఆషాఢమాసం, శుక్లపక్షం

తిథి : ద్వాదశి 08.06 వరకు
నక్షత్రం : పూర్వాషాఢ 11.48 వరకు
వర్జ్యం : 01.55 నుండి 03.30 వరకు
దుర్ముహూర్తం : 05.51 నుండి 07.31 వరకు
రాహుకాలం : 09.10 నుండి 10.45 వరకు
మంచి సమయం : 07.12 నుండి 08.44 వరకు
సూర్యోదయం : 5.47కి
సూర్యాస్తమయం : 6.27కి

వార్తాప్రభ తెలుగు దినపత్రిక క్లాసిఫైడ్స్
రోజుకు రూ.300/- మాత్రమే
మినిమం 1X6 నెలకు : రూ.1999/-
మరిన్ని వివరాలకు : 9347993188, 9666568661
● అమ్మకం ● అద్దెకు ● కంప్యూటర్ ● ఫర్నీచర్స్ ● స్థలం ● ఆటోమొబైల్స్ ● కావలెను ● సర్వీసు

## వార్తాప్రభ - రాశిఫలాలు




12 రాశుల వారు ఎలాంటి పరిహారాలు పాటించాలనే ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం...

**మేష రాశి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు చాలా విషయాల్లో జాగ్రత్తగా ఉండాలి. మీరు పిల్లల వైపు నుండి కొన్ని నిరుత్సాహకరమైన వార్తలను వినొచ్చు. అయితే సాయంత్రం, కొన్ని పెండింగ్ పనులు పూర్తయ్యే అవకాశం ఉంది. ఇది మనస్సులో సంతోషాన్ని కలిగిస్తుంది.

**వృషభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో రాజకీయ రంగంలో ఉండే వారు చేసే ప్రయత్నాలన్నీ సఫలమవుతాయి. మీకు ప్రజల నుంచి మద్దతు లభిస్తుంది. మీరు ప్రభుత్వ అధికారం నుండి పూర్తి ప్రయోజనం పొందుతారు.

**మిధున రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు తాము చేసే పనుల్లో జాగ్రత్తగా ఉండాలి. ఉన్నతాధికారులతో వాగ్వాదాలు పెట్టుకోకండి. పిల్లల చదువులో విజయం లేదా ఏదైనా పోటీ కారణంగా మీ మనస్సు ఆనందంగా ఉంటుంది.

**కర్కాటక రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు సమాజంలో గౌరవం, ప్రతిష్ట పెరుగుతాయి. మీ పని ప్రాంతంలో పరిస్థితులు మెరుగుపడతాయి. తల్లిదండ్రుల సహాయంతో, కుటుంబ వ్యాపార సమస్యలు పరిష్కరించబడతాయి. మీ వ్యాపారంలో మంచి లాభాలొచ్చే అవకాశాలున్నాయి.

**సింహ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో ఉద్యోగులు కార్యాలయంలో తమ పని విషయంలో అధికారుల నుంచి ప్రశంసలు అందుకుంటారు. దీంతో మీకు చాలా లాభదాయకంగా ఉంటుంది. అయితే ఈరోజు మీకు శత్రువులు కూడా ఏర్పడొచ్చు.

**కన్య రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు చట్టానికి సంబంధించిన విషయాలలో విజయం సాధించొచ్చు. మీ సంపద కూడా పెరుగుతుంది. ఉద్యోగులు కార్యాలయంలో చేసే ప్రయత్నాలన్నింట్లో విజయం సాధిస్తారు. ఉద్యోగాలతో సంబంధం ఉన్న వ్యక్తులు ఈరోజు ప్రమోషన్ పొందొచ్చు.

**తులా రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు కుటుంబ వాతావరణం ప్రశాంతంగా ఉంటుంది. మీ కుటుంబ సభ్యుల్లో ఆనందం పెరుగుతుంది. ఉద్యోగులకు కార్యాలయంలో ఎదురవుతున్న సమస్యలు ఈరోజు ముగుస్తాయి. ఈరోజు మీ సంబంధాలు బలపడతాయి.

**వృశ్చిక రాశి ఫలితాలు..** ఈ రాశి వారిలో వ్యాపారులకు వ్యాపార సంబంధిత ప్రణాళికలు విజయవంతమవుతాయి. దీని వల్ల మీకు మంచి లాభాలొస్తాయి. పిల్లల పురోగతి వల్ల మీ మనసులో ఆనందంగా ఉంటుంది. ఈరోజు మీ ఆరోగ్యం క్షీణించొచ్చు.

**ధనస్సు రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో ఉపాధి కోసం ఎదురుచూస్తున్న వారికి కొన్ని శుభవార్తుల వినిపిస్తాయి. దీని వల్ల వారి భవిష్యత్తు గురించి ఆందోళనలు తగ్గుతాయి. మీరు ఈరోజు విదేశాల్లో ఉన్న బంధువుల నుండి కొన్ని శుభవార్తలు వినొచ్చు.

**మకర రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు కుటుంబ, ఆర్థిక విషయాలకు సంబంధించి కొనసాగుతున్న సమస్యలు పరిష్కారమవుతాయి. మీరు ఈరోజు వ్యాపారంలో కొన్ని పెద్ద లాభాలను పొందొచ్చు. మీ తల్లిదండ్రుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి.

**కుంభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు ప్రేమ జీవితంలో కొంత మానసిక ఒత్తిడికి లోనవుతారు. అయితే ఉద్యోగులకు కార్యాలయంలో అనేక సమస్యల నుంచి ఉపశమనం లభించే అవకాశం ఉంది. మీ జీవనోపాధికి సంబంధించిన రంగంలో పని చేసే వ్యక్తులు విజయం సాధిస్తారు.

**మీన రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు వైవాహిక జీవితంలో ఏదైనా అడ్డంకి ఏర్పడితే, అది ఈరోజుతో ముగుస్తుంది. మీ జీవిత భాగస్వామిని షాపింగ్‌కు తీసుకెళ్లొచ్చు. మీ రు ఏదైనా వ్యాపారంలో పెట్టుబడి పెట్టాలని ఆలోచిస్తున్నట్లయితే, కొంత సమయం వేచి ఉండాలి.

# సర్దార్ గౌతు లచ్చన్న ఆదర్శప్రాయుడు - ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్

● మైలవరంలో ఘనంగా సర్దార్ గౌతు లచ్చన్న 115వ జయంతి





**మైలవరం,ఆగష్టు 16 (వార్తాప్రభ) :** స్వాతంత్ర్య సమరయోధుడి గానే కాకుండా స్వతంత్ర భారత రాజకీయాలలో తనదైన ముద్ర వేసుకున్న సర్దార్ గౌతు లచ్చన్న అందరికి ఆదర్శ ప్రాయుడని స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ అన్నారు. మైలవరం పట్టణంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మాజీమంత్రి, దివంగత నేత సర్దార్ గౌతు లచ్చన్న115వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ గౌతు లచ్చన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బలహీన వర్గాల సంక్షేమాల కోసం ఆయన చేసిన ఉద్యమాలు నేటి తరాని కి స్ఫూర్తిదాయకమన్నారు. దేశంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ తరువాత సర్దార్ అనే గౌరవం పొందిన ఏకైక వ్యక్తి గౌతు లచ్చన్న అని అన్నారు. ఆయన అనేకమంది జాతీయ నాయకులతో కలిసి భారతదేశ స్వాతంత్ర్య పోరాటాల లో పాల్గొని జైలు జీవితం గడిపారని తెలిపారు. గౌతులచ్చన్న 6 పర్యాయాలు, ఆయన కుమారుడు శ్యాంసుందర్ శివాజీ 6 సార్లు తాజాగా ఆయన మనుమరాలు గౌతు శిరీష 13వ సారి శాసనసభకు ఎన్నికయ్యారని వెల్లడించా రు. దీన్నిబట్టి ఆయన కుటుంబానికి ప్రజల్లో ఉన్న ఆదరణను ఏమిటో అర్థమ వుతుందన్నారు.

**జోగి రమేష్ అంటించుకున్న బురదను కులానికి పూయాలని చూస్తున్నాడు:** కులాన్ని అడ్డు పెట్టుకుని మంత్రి పదవి పొందిన జోగి రమేష్ అవినీతి బురద అంటించుకొని ఆ బురదను కులానికి పూయాలని చూస్తున్నాడని ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఆరోపిం చారు. అవినీతికి పాల్పడి కేసుల్లో ఇరుక్కోగా చట్టప్రకారం అతని కుమారు డుని ఏసిబి వాళ్ళు అరెస్టు చేస్తే ఇది బీసీలు, గౌడ కులంపై దాడిగా చిత్రీకరించ డం చాలా దుర్మార్గమన్నారు. తనకు ప్రాతినిధ్యం ఇవ్వలేదని మైలవరంలో గౌతు లచ్చన్న విగ్రహ ఆవిష్కరణను అడ్డుకున్న వ్యక్తి జోగి రమేష్ అని అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేయలేకపో యాడన్నారు. జోగి రమేష్ మంత్రిగా వున్నప్పుడు రూ. 7లక్షలు తీసుకుని ఓ బీసీ సోదరునికి ఉద్యోగం అమ్ముకోగా, తాజాగా అతని ఉద్యోగం పోయిందని, కానీ ఆ బీసీ సోదరునికి కూడా పైసా ఖర్చు లేకుండా తిరిగి తను మరో ఉద్యోగం ఇప్పించినట్లు పేర్కొన్నారు. తాను శాసనసభ్యునిగా ఉన్న హయాంలో గౌడ కులానికి సముచిత ప్రాధాన్యం ఇచ్చినట్లు వెల్లడించారు. గౌతు లచ్చన్న ఆశయాలను సాధిస్తామని ఎమ్మెల్యే స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత గౌడ సంఘం జాతీయ అధ్యక్షులు పేరం శివనాగేశ్వరరావు గౌడ్, ఉమ్మడి కృష్ణాజిల్లా అధ్యక్షులు పరికెల వెంకట్రావు గౌడ్, ఏ ఎం సి మాజీ చైర్మన్ వుయ్యూరు నరసింహారావు, సిహెచ్ చిట్టిబాబు స్థానిక ఎన్డీఏకూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 100 అన్న క్యాంటీన్ లు ప్రారంభం శుభపరిణామం -టిడిపి అధికార ప్రతినిధి పోతర్ల రమేష్

**అమరావతి,ఆగష్టు 16 (వార్తాప్రభ) :** రాష్ట్ర వ్యాప్తంగా 100 అన్న క్యాంటిన్లు ప్రారంభించడం శుభపరిణామంగా టీడీపీ అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ పేర్కొన్నారు. విజయవాడలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీఎం చంద్రబాబు పేదల కోసమే ఎప్పుడూ ఆలోచిస్తారని తెలిపారు. అన్న క్యాంటిన్లకు అద్వితీయ స్పందన వస్తోందని చెప్పారు. దాతలు కూడా ముందుకు వచ్చి కోట్ల రూపాయలు విరాళంగా ఇస్తున్నారని వివరించారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి కోటి రూపాయలు, శ్రీనివాస్ రాజు మరో కోటి రూపాయలు విరాళం ఇచ్చారని గుర్తు చేశారు. పలువురు మంత్రులు కూడా తమ నెల జీతం అన్న క్యాంటిన్ కు విరాళంగా ప్రకటించడం అభినందనీయం అన్నారు.

CHAITANYA COLLEGE
Huda : Maitrivanam, Ground Floor, Ameerpet, Hyderabad-38
Ph : 040-23734825
Direct 10th Class in 6 Months (APOSS) (NIOS) INTER in 6 Months (APOSS) (NIOS)
ONE SITTING (for Discontinued)
B.A./B.Com./B.Sc (All), B.B.A./B.C.A./M.A., M.Com./M.Sc.(All), M.B.A./M.C.A. M.S.W./M.A.(Edu)., Polytechnic Diploma, B.Tech (All), M.Tech (All) M.Phil (All Desiplene)
Director & Correspondent
B.V. TRINADH
MA. M.Ed, M.Phil (Edu.), L.L.B., Cell : 93908 22625

సాయి
కాలేజ ఆఫ్ నర్సింగ్ సద్గురు స్కూల్ ఆఫ్ నర్సింగ్ కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపి & రీహాబిలిటేషన్
B.P.T., M.P.T. (Neuro, Ortho, Cardio & Respiratory)
B.Sc. (నర్సింగ్), M.Sc. (నర్సింగ్), G.N.M
రాజమండ్రి : 533 103. ఫోన్ : 0883-2490222, 2493
www.saiedugroup.com

ప్రొ॥ జి.రాంబాబు సెల్ 991228666 9010033294
శ్రీ లక్ష్మి వెంకటేశ్వర రియల్ ఎస్టేట్
ఇన్సూరెన్స్ ఏజెంట్
LIC
వసంత పంచమి శుభాకాంక్షలు Maha Shivratri
ఇల్లు, స్థలాలు, పొలాలు అమ్మదలచిన, కొనదలసిచమరియు
మీ జీవిత భద్రత కొరకు లైఫ్/ హెల్త్ ఇన్సూరెన్స్ కొరకు సంప్రదించండి

ఎం.బి. పెయింట్స్
MALLAIAH BROTHERS 60
హెడ్ ఆఫీస్ : 4-8-847, గౌలీగూడ, హైదరాబాద్-500 012.
తెలంగాణ బ్రాంచి ఆఫీస్ : 29-1-25/8, శేషాద్రి వీధి, గవర్నర్‌పేట విజయవాడ - 520 002. ఆంధ్రప్రదేశ్
మా వద్ద అన్ని రకాల ఆయిల్ బేస్ ఎనామిల్ పెయింట్స్, వాటర్ బేస్ డిస్టంబర్స్, సిమెంట్ ప్రీమియర్, వాల్ పుట్టి, వార్నిష్, పెయు, అల్యుమినియం పెయింట్స్, కెపిఎఫ్ గ్రే ఎన్‌సి తిన్నర్, బీరువా ఫర్నిచర్‌లకు వేయు కలర్స్, హ్యామర్ టోన్ కలర్, పౌడర్ టెక్స్‌తో సహా అన్ని రకాల షేడ్స్, మార్కెట్‌లో లేని కలర్స్ మా వద్ద సరసమైన ధరలకు లభించును.

పోతిన కుమార్ సెల్ : 6300148993 9014094388
విజయ మిల్క్ పార్లర్
కుమార్ మిల్క్ విన్నకోటవారి చౌక్, విజయవాడ-1
మా వద్ద విజయవారి పాలు, పాల పదార్థములు ఆర్డరుపై సప్లయి చేయబడును.
డోర్ డెలివరీ సౌకర్యము కూడా కలదు
VIJAYA

SHREE YADAV & CO.,
EXCLUSIVE SHOWROOM : TILES - SANTARYWARE - FAUCETS - KITCHEN SINKS - MIRRIORS cere Kajaria, MYK LATICRETE ADHEVISES & GROUTS
Dealers & Stockist in : RAMCO, RASSI, COROMANDAL KINGS Cements ALL Brands Cements & White cement Visaka & Charminar AC Sheets, G.I., C.I., S.W.G., M.S.Pipes & Fittings, AC Sheets, Doors, Windows, Steel Sink, CP Bathroom Fittings Tiles, Sanitary Ware & Hardware Ets., Marbles, Granite & Elevation Tiles (Stone Polishing & Cutting Works)
MARBLES, GRANITES & ELEVATION TILES (STONE POLISHING & CUTTING WORKS)
#10-127, Prem Vijaya Nagar colony, Near Mirzalguda Bus Stop, Malkajgiri, Hyderabad - 500 047

Satish : 8019483304 - Ranga : 9247284050
దివ్యసాయి ఎలక్ట్రికల్స్
DIVYASAI ELECTRICALS
WHOLESALE & RETAIL ELECTRICAL GOODS
Opp. Steel Palce, Samarangam Chowk, Main Road, Vijayawada - 520 001
VIHAN GM legrand FINECAB

# ఉత్తమ సేవకు దక్కిన అరుదైన గౌరవం

● మండల వ్యవసాయ అధికారి సంధ్యా రాణి కి ఉత్తమ సేవా పురస్కార్ అవార్డు

● జిల్లా కలెక్టర్ సృజన చేతులు మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న సంధ్యా రాణి



**మైలవరం,ఆగష్టు 16 (వార్తాప్రభ) :** విధి నిర్వహణలో భాధ్యత గా వ్యవహరించడం, రైతులకు అందుబా టులో ఉంటూ ఎప్పటికప్పుడు వారికి పంట సాగులో సూచనలు సలహాలు ఇవ్వడంతోపాటు జిల్లా ఉన్నతాధికారు లు, ప్రజాప్రతినిధుల ఆదేశాలు సూచన లు పాటిస్తూ మైలవరం మండల వ్యవసాయ అధికారిణిగా బాధ్యతలు చేపట్టిన రెండేళ్లలోనే మండలంలో మంచి గుర్తింపు సంపాదించుకున్న కె. సంధ్యారాణి కి ఉత్తమ సేవా పురస్కార్ గౌరవం దక్కింది. 78 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలో ఉత్తమ సేవలందిస్తున్న ఉద్యోగులకు ప్రభుత్వం ప్రకటించిన ఉత్తమ సేవా పురస్కార్ అవార్డు కు సంధ్యారాణి ఎంపికయ్యారు. ఈ నెల 15వ తేదీ గురువారం విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.సృజన చేతుల మీదగా సంధ్యారాణి ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. పంటల బీమా, ఈ -క్రాప్ వంటి రైతు సంక్షేమ పథకాల అమలులో జిల్లాలోనే ఉత్తమ ప్రతిభ చూపడంతో ఆమె ను ఈ అవార్డు వరించింది. ఉత్తమ సేవా పురస్కార్ అవార్డు అందుకున్న ఎం ఏ వొ సంధ్యారాణి ని కార్యాలయ సిబ్బంది అభినందించి శుభాకాంక్షలు తెలియజే శారు. ఆమె సేవలకు దక్కిన అరుదైన గౌరవం అని కొనియాడారు.

# గాజుల గౌరి దేవిగా... వేపచెట్టు కనకదుర్గమ్మ...

● వేలాది గాజులతో అలంకరణ

● అమ్మవారిని దర్శించేందుకు పోటెత్తిన భక్తులు



**అమలాపురం,ఆగష్టు 16 (వార్తాప్రభ) :** వరలక్ష్మి వ్రత మహొత్సవాన్ని పురస్కరించుకుని అమలాపురం కల్వకొలను వీధిలో వేంచేసి ఉన్న శ్రీ వేపచెట్టు కనకదు-ర్గమ్మ వారికి వేలాది గాజులతో గాజుల గౌరి దేవిగా విశేష అలంకరణ చేశారు. జర్నలిస్టు పిండి శేషు, దీపిక దేవి దంపతులు సమకూర్చిన సుమారు 50 వేల పైగా గాజులతో అమ్మవారిని శుక్రవారం రోజు శోభాయమానంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. అందులో భాగంగానే జగన్మాతకు గాజుల్నే పట్టు చీరగా కట్టి, రత్నాల నగలుగా పెట్టి, పూలహారాలుగా వేసి, వాటినే ప్రసాదంగానూ పంచుతున్నారు. భక్తులు సైతం ఆది పరా శక్తికి దర్శించి చిట్టి గాజుల దండల్ని పూలమాలలుగా వేస్తూ కానుకలుగా సమర్పిస్తున్నారు. ఈ అమ్మవారిని దర్శించేందుకు భక్తులు, మహిళలు పోటెత్తారు.

## ఆరోగ్యశ్రీపై ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్టు సీఈవో లక్ష్మీశ స్పందన

**అమరావతి,ఆగష్టు 16 (వార్తాప్రభ) :** ఆరోగ్యశ్రీ బకాయిలపై ఎన్టీఆర్ వైద్యసేవ ఆరోగ్యశ్రీ ట్రస్టు సీఈవో లక్ష్మీశ స్పందించారు. ఆరోగ్యశ్రీ అనుబంధ ఆసుపత్రులకు ఈరోజు (బుధవారం) 200 కోట్ల రూపాయల బకాయిలు విడుదల చేసినట్లు తెలిపారు. మరో 300 కోట్ల రూపాయలను సోమవారం విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. ఆరోగ్యశ్రీ ద్వారా ఇస్తున్న వైద్యసేవలకు అంతరాయం కలిగించవద్దని ఆసుపత్రుల యాజమాన్యాలకు విజ్ఞప్తి చేశారు. రోగులు ఆరోగ్యశ్రీ సేవలపై ఆందోళన చెందవద్దని తెలిపారు.

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

-యాడ్స్ మేనేజర్, వార్తాప్రభ

# అన్న కేంటిన్ పునఃప్రారంభం..

● ముఖ్యఅతిథిగా హాజరైన సుబ్బు..



**కాకినాడ,ఆగష్టు 16 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం తిరిగి ఏర్పాటు చేసిన అన్న కేంటీన్లు కాకినాడలో శుక్రవారం నుంచి పునఃప్రారంభం అయ్యాయి. స్థానిక సంతచెరువు అన్న కేంటీన్నున ప్రారంభం కార్యక్రమంలో నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మండపాక సుబ్బు ముఖ్యఅతిథిగా హాజరై సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు గురువారం రాష్ట్ర వ్యాప్తంగా 100 అన్నా క్యాంటీన్లు ప్రారంభించిన సంగతి తెలిసిందే. ప్రారంభ కార్యక్రమంలో భాగంగా పెద్ద మార్కెట్ సంత చెరువు వద్ద ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే వనమాడి కొండబాబు విచ్చేసిన అనంతరం మండపాక సుబ్బు నారా చంద్రబాబునాయుడు కటౌట్ ఏర్పాటు చేసి అనంతరం ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు మండపాక సుబ్బు స్వీకరించారు. పేదలతో అల్పాహారం తీసుకోవడం సంతోషం కలిగించిందన్నారు. 27 వార్డు ఇంచార్జి కోడూరి పెద్ద 28 వ వార్డు ఇంచార్జి రెడ్నం సత్తిబాబు, 29వ వార్డు ఇంచార్జి అమాలగంటి బల రామ, చింతలపూడి రవి పీనిశెట్టి చిన్న, నాగం బాల వీర్రాజు, నెల్లి వెంకటరమణ, నక్క షూరీ బాబు, బంగారు సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# కస్టమ్స్ హౌస్ నందు ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు






**కాకినాడ,ఆగష్టు 16 (వార్తాప్రభ) :** 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కాకినాడ కస్టమ్స్ అదనపు కమిషనర్ జి. రామకృష్ణ రాజు యాదవ్, కాకినాడ కస్టమ్ హౌస్ నందు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆయన కస్టమ్స్ అధికారులను, సిబ్బందిని కస్టమ్స్ మెరైన్ సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగించారు. ప్రతి భారతీయ పౌరుడు దేశం స్థిరమైన, సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేయాల్సిన బాధ్యతను ఆయన ప్రస్తావించారు. కస్టమ్స్ శాఖలో అమలవుతున్న వివిధ సంస్కరణలు, వాణిజ్యానికి సులభతరం చేసేందుకు, అలాగే పన్ను నిర్వహణను మెరుగుపరచడానికి టెక్నాలజీ వినియోగాన్ని ఉద్ఘాటిస్తూ, కస్టమ్స్ అధికారులు మరియు సిబ్బంది తాజా సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకోవాలని కోరారు. ఈ శుభ దినాన భారతదేశం నిజమైన స్వావలంబన సాధించేలా పనిచేయాలని రామకృష్ణ రాజు యాదవ్ ప్రతి ఒక్క అధికారిని, సిబ్బందిని ప్రతిజ్ఞ చేయమని పిలుపునిచ్చారు. అనంతరం ఆయన కస్టమ్స్ జెట్టీ లోని కస్టమ్స్ పర్యవేక్షణ మరియు గస్తీ నౌక వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో అసిస్టెంట్ కమీషనర్లు అబ్దుల్ అజీమ్ ఎమ్. శ్రీనివాస్, ఇతర కస్టమ్స్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై అధికారులతో చర్చించిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



**శేరిలింగంపల్లి,ఆగస్టు 16 (వార్తాప్రభ)**: శేరిలింగంపల్లి నియోజకవర్గం,శేరిలింగంపల్లి మున్సిపల్ కార్యాలయంలో డిప్యూటీ కమీషనర్ రజినీకాంత్ రెడ్డి ని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం డిప్యూటీ కమీషనర్ రజినీకాంత్ రెడ్డి తో సమావేశమై గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయదుర్గం,నల్లగండ్ల హుడా, డిఫెన్సె కాలనీ,లో డ్రైనేజీ సమస్యను,నీటి సమస్యలను మరియ రోడ్లు,పరిష్కారానికి మార్గం చూపు వలసిందిగా కోరడం జరిగింది. అనంతరం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దుర్గాప్రసాద్ తో సమావేశమై గచ్చిబౌలి డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలపై, చేపట్టవలసిన అభివృద్ధి పనులపై,కొనసాగుతున్న అభివృద్ధి పనులపై ప్రత్యేకంగా కార్పొరేటర్ రెడ్డి చర్చించారు. పెండింగులో ఉన్న పనులను వెంటనే ప్రారంభించి త్వరిత గతిన పూర్తయ్యేలా చూడాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దుర్గాప్రసాద్ ని కార్పొరేటర్ కోరారు. ఈ కార్యక్రమం సీనియర్ నాయకులు శేఖర్,మన్నే రమేష్,రాజు,నరసింహ మని తదితరులు పాల్గొన్నారు.

## మహిళ లోకానికి మాజీ మంత్రి కేటీఆర్ క్షమాపణ చెప్పాలి

■ కాంగ్రెస్ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్




**శేరిలింగంపల్లి,ఆగస్టు 16 (వార్తాప్రభ)**: మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పట్ల మాజీ మంత్రి కేటీఆర్ అనుచితంగా మాట్లాడిన సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్ పాల్గొన్నారు. తెలంగాణ మహిళల పట్ల ఇంత అవమానకరంగా మాట్లాడి వారి ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసిన కేటీఆర్ వైఖరిని నిరసిస్తూ శుక్రవారం మియాపూర్ మైత్రి నగర్ కమ్మన్ వద్ద నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు,డివిజన్ అధ్యక్షులు,మహిళలతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వి.జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు కల్పించిన ఉచిత బస్ ప్రయాణంతో ప్రజలలో వచ్చిన ఆదరణను చూసి ఓర్వలేక తెలంగాణ మహిళ సమాజ ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడుతున్నారు,కేటీఆర్ ఒక ప్రధానమైన ప్రతిపక్ష పార్టీలో ఉండి,కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పథకాలు,కార్యక్రమాలకు తనవంతుగా సలహాలు సూచనలు చేస్తూ,తెలంగాణ ప్రాంత ప్రజలకు లాభం చేకూర్చే విధంగా ఉండాలి కానీ తెలంగాణ సమాజం సిగ్గుపడేలా మాట్లాడం అనేది కేటీఆర్ యొక్క అనాలోచిత విధానానికి,అహంకారానికి నిదర్శనం అని అన్నారు. ఇక ముందు ఇలాంటి ధోరణిలో మాట్లాడకుండా ఉండాలని,కేటీఆర్ తెలంగాణ ప్రాంత మొత్తం ఆడపడుచులతో పాటు తన ఇంటి ఆడపడుచులను కూడా అవమానపరిచిన విధంగా మాట్లడడం చాలా బాధకరమని అని పోర్కొన్నరు.. ఈ నిరసన కార్యక్రమంలో నియోజకవర్గ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కేటీఆర్ పై చర్యలు తీసుకోవాలని ఆయన మహిళా లోకానికి క్షమాపణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ అధ్యక్షులు,డివిజన్ అధ్యక్షులు,నాయకులు,మహిళలు,యువకులు,యూత్ కాంగ్రెస్,ఎన్.ఎస్.యు.ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలపై కేటీఆర్ అభ్యంతరకర వ్యాఖ్యలు దారుణం

-కాంగ్రెస్ నాయకులు కుమార్ యాదవ్ తీవ్ర అభ్యంతరం



**కూకట్ పల్లి, ఆగస్టు 16 (వార్తాప్రభ)**: ఆర్టీసీ బస్సుల్లో మహిళలు బ్రేక్ డాన్సులు, రికార్డింగ్ డాన్సులు వేసుకోవచ్చు అంటూ మహిళల పట్ల అవమానకరంగా మాట్లాడిన కేటీఆర్ వైఖరి దారుణమని కాంగ్రెస్ నాయకులు కుమార్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మనిషికో బస్సు పెట్టండి, కుట్లు, అల్లికలు అవసరం అయితే డాన్స్ లు, రికార్డింగ్ డాన్స్ లు కూడా చేసుకుంటారు అంటూ మహిళలను అవమానించే విధంగా మాట్లాడిన కేటీఆర్. అనుచిత వ్యాఖ్యలు రాజకీయ రంగంలో దారుణమని సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుమార్ యాదవ్ తప్పు పట్టారు. పేద మహిళలు తమ జీవనోపాధి కోసం చిన్న చిన్న వ్యాపారాలు చేసుకోవడానికి ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి వెళ్ళడానికి మహిళలకు వరప్రదాయిని ఫ్రీ బస్సు అన్నారు. మహిళా, శిశు సంక్షేమ శాఖామంత్రి మనందరి ఆడబిడ్డ సీతక్క మాట్లాడిన మాటలను కించపరుస్తూ మాట్లాడడం కేటీఆర్ అహంకారానికి నిదర్శనమన్నరు. పబ్బులో, క్లబ్బులలో తిరుగుతూ డ్యాన్స్ లు చేసే దురంహంకారి కేటీఆర్ కు పేదింటి ఆడబిడ్డలను రికార్డింగ్ డాన్స్ లు చేసుకోండి అంటూ కించపరిచే విధంగా మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. మహిళలు ఫ్రీ బస్సు ఉపయోగిస్తే అంత కండ్లమంట ఎందుకని, మహిళల పట్ల మీకున్న గౌరవం ఇదేనా అంటూ కేటీఆర్ పై సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుమార్ యాదవ్ తీవ్రంగా మండిపడ్డారు.

## ఎక్సైజ్ శాఖ అధికారులు ఉన్నట్టా లేనట్టా?

■ వైన్ షాప్ సిండికేట్ దందాపై పలుమార్లు కథనాలు రాసిన పట్టించుకోని వైనం ■ ఎక్సైజ్ అధికారుల అండదండలతో రెచ్చి పోతున్న లిక్కర్ మాఫియా ■ మామూళ్ల మత్తులో ఎక్సైజ్ అధికారులు ఉన్నారని ఆరోపణలు ■ ఈ అంశంపై జిల్లా ఉన్నత అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్న స్థానికులు



**దంతాలపల్లి ఆగస్టు 16 (వార్తా ప్రభ)** గత వారం రోజుల క్రితం దంతాలపల్లి మండల కేంద్రంలో ఉన్న మంజునాథ వైన్ షాప్ నుండి అక్రమంగా మద్యం బెల్ట్ షాపులకు తరలిస్తు, స్టిక్కర్ పేరుతో లిక్కర్ దందా కొనసాగిస్తున్నారని, వార్తా ప్రభ తెలుగు దినపత్రికలో ప్రచురించినప్పటికీ, ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం చీమకుట్టనట్టు వ్యవహరించడం చర్చనీ అంశంగా మారింది. ఈ దందాను కస్టడీ చేయవలసిన ఎక్సైజ్ అధికారులే, లిక్కర్ మాఫియాకు కొమ్ము కాస్తున్నారా అని అధికారుల తీరు పలు అనుమానాలకు తావిస్తుంది. వైన్ షాప్ యజమానులు మాత్రం ఎవరు ఏమి రాసుకున్న, మమ్ములను ఏమి చేయలేరు అంటూ, మాట్లాడుకోవడం ఆస్యాస్పదంగా మారింది. దీని మూలంగా ఎక్సైజ్ శాఖ అధికారులు ఉన్నట్లా లేనట్లా అంటూ స్థానికులు చర్చించుకుంటున్నారు. వైన్ షాప్ యజమానులు కల్తీ మద్యం కూడా అమ్మకాలు చేస్తున్నారనే వదంతులు వినిపిస్తున్నాయి, కానీ స్థానిక ప్రజలు మాత్రం ఇది నిజమే అంటున్నారు. దీనికి కారణం ఎక్సైజ్ శాఖ అధికారుల పర్యవేక్షణ లోపం మూలంగానే వైన్ షాపుల సిండికేట్ దందా, ఇటు కల్తీ మద్యం అమ్మకాలు"మూడు పువ్వులు ఆరు కాయలుగా" కొనసాగడం విశేషం. కావున జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి లిక్కర్ మాఫియా ఆగడాలకు, అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

## దుగ్యాల శ్రీనివాసరావు సేవలు చిరస్మరణీయం

■ తొర్రూర్ లో ఘనంగా దుగ్యాల శ్రీనివాసరావు 60వ జయంతి వేడుకలు



**తొర్రూర్ ఆగస్టు 16 (వార్తా ప్రభ)** చెన్నూరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు డాక్టర్ దుగ్యాల శ్రీనివాసరావు, 60వ జయంతి వేడుకలను స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో కాంగ్రెస్ పార్టీ వీరాభిమాని శ్రీనివాసరావు అనుచరుడైన వెల్తురు మల్లేష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. శుక్రవారం ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీకి ఈ ప్రాంత ప్రజలకు దుగ్యాల చేసిన సేవలు, చిరస్మరణీయం అన్నారు. చెన్నూరు శాసనసభ్యులుగా ఈ ప్రాంత ప్రజలకు, ఎన్నో సేవలు చేశాడని, నియోజకవర్గ అభివృద్ధికి, కర్తవ్యా దీక్షతో పని చేయడం జరిగిందన్నారు. ఆయన అకాల మృతి కారణంగా, ఈ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ ఓ గొప్ప నాయకున్ని కోల్పోవడం, బాధాకరమన్నారు. శ్రీనివాస రావు లాంటి నాయకుడు ఇక లేడు ఇక రాడు అన్నారు. ఆయన ఎమ్మెల్యేగా ఈ ప్రాంతంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేసి కాంగ్రెస్ పార్టీలోనే అనేకమంది నాయకులను కార్యకర్తలను, తయారుచేసిన ఘనత దుగ్యాలకే దక్కుతుందన్నారు. ఆయన అనుచరులుగా మమ్ములను పార్టీ కార్యక్రమాల్లో ముందు కు నడిపించిన శ్రీనివాసరావు ఆశయాలను చివరి వరకు కొనసాగిస్తామని ఆయన తెలిపారు.

## ఆగస్టు 20న బీసీల సదస్సు విజయవంతం చేయండి

■ బ్రోచర్ ఆవిష్కరించిన అఖిల భారత యాదవ మహాసభ

■ పెద్దపల్లి జిల్లా కేంద్రంలో అఖిల భారత యాదవ మహాసభ



**పెద్దపల్లి, ఆగస్టు 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పెద్దపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు మేకల మల్లేశం యాదవ్ శుక్రవారం పత్రిక సమావేశం నిర్వహించి, మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా కేంద్రంలో పెద్దపల్లి పట్టణం నందు ఈనెల 20 తారీకు కమాన్ చౌరస్తా దగ్గరలోని ఎంబి గార్డెన్లో బీసీ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలుపుతూ కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. పెద్దపల్లి జిల్లాలో ఉన్న యాదవులు, యాదవ యువత పెద్ద సంఖ్యలో బీసీ సదస్సులో పాల్గొని విజయవంతం చేయాలని పత్రికాముఖంగా కోరారు. మనమెంతో మనకంత అనే నినాదంతో దేశంలో రాష్ట్రంలో సమగ్ర కుల జనగణన ను చేపట్టి స్థానిక సంస్థల ఎన్నికలు రాష్ట్రంలో నిర్వహించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ను అమలు పరిచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేస్తూ బీసీ సదస్సును నిర్వహిస్తున్నామని ఇట్టి సభకు స్వచ్ఛందంగా యాదవులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి బీసీ సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ స్టేట్ కౌన్సిల్ మెంబర్ శిలారపు పర్వతాలు యాదవ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పరి శ్రీనివాస్ యాదవ్ బత్తిని లక్ష్మణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## తీసుకున్న అనుమతికి చేస్తున్న నిర్మాణానికి పొంతన లేదు...

■ బస్ స్టాండ్ సమీపంలో బహుళ అంతస్తు నిబంధనలకు విరుద్ధం

■ అక్రమ పద్ధతుల్లో అనుమతులు ఇస్తున్న కమిషనర్ పై చర్యలు తీసుకోవాలి

■ విలేకరుల సమావేశంలో బీఎస్పీ ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సామాన్య ప్రజలు చిన్న పొరపాటు చేస్తే సవాలక్ష కండీషన్లు పెట్టి వెంటాడి వేధించే అధికారులు బడా బాబులు ఎంత పెద్ద తప్పు చేసినా మిన్న కుండి పోతున్నారని చట్టం ఉన్న వాడికే చట్టం అనే నానుడిని నిజం చేస్తున్నారని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ మండిపడ్డారు. శుక్రవారం తన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్తగూడెం మున్సిపల్ పరిధి లోనీ బస్ స్టాండ్ సమీపంలో మధురబస్తీలో ఓ వ్యక్తి బహుళ అంతస్తుల నిర్మాణం చేపట్టారని ఐతే దరఖాస్తులో కేవలం 176 గజాలకు మాత్రమే అనుమతి తీసుకుని సుమారు 475 గజాల్లో నిర్మాణం చేపట్టారని వివరించారు. ఇంటి నెంబర్లు 9-1-148,9-1-149,9-1-150,9-1-151 అప్లై చేయగా మున్సిపల్ అధికారులు మాత్రం 176 గజాలకు అనుమతి ఇచ్చారని పేర్కొన్నారు. జాతీయ రహదారికి పక్కనే ఉండడంతో సైడ్ కాలువల కోసం 20 అడుగులు(6మీటర్లు),బిల్డింగ్ మూడు వైపులా 7 అడుగులు(2మీటర్లు) సెట్ బ్యాక్ తీసుకొని నిర్మాణం చేయాలనే నిబంధనను సైతం తూట్లు పొడిచారని ఆరోపించారు. రాజకీయ పలుకుబడి ఉపయోగించి అక్రమ సెల్లార్ నిర్మాణం జరుగుతుందని ఈ విషయమై పలుమార్లు ఫిర్యాదు చేశామని జూన్ 10న,20న రెండు సార్లు తూతూ మంత్రంగా నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధి కుమ్మక్కై ఈ అక్రమ నిర్మాణానికి సహకరిస్తున్నారని ధ్వజమెత్తారు. స్థానిక మున్సిపల్ కమీషనర్ పాత్రపై తక్షణమే విచారణ జరిపించి,అక్రమ నిర్మాణానికి అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశారు. లేదంటే తమ పార్టీ ఆధ్వర్యంలో దశల వారీగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు,వంగా రవిశంకర్,తడికమళ్ళ దిలీప్,నవతన్, మురళీ తదితరుల పాల్గొన్నారు.

## జర్నలిస్టుల దీక్షలు 14వ రోజు

**జగిత్యాల, ఆగస్టు 16(వార్తాప్రభ)**: ఇళ్ల స్థలాల సాధన కోసం జగిత్యాల జర్నలిస్టులు చేపట్టిన నిరసన దీక్ష 14వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పలు సంఘాల నాయకులు దీక్ష శిబిరాన్ని సందర్శించి తమ సంఘీభావాన్ని ప్రకటించారు. జర్నలిస్టుల న్యాయమైన కోరికలు ప్రభుత్వం వెంటనే తీర్చాలని కోరారు. సమస్య పరిష్కారమయ్యే వరకు తాము మద్దతు ఇస్తామని ప్రకటించారు. జగిత్యాల రియల్ ఎస్టేట్ అసోసియేషన్ సభ్యులు దీక్షా చేపట్టిన జర్నలిస్టులకు తమ సంఘీభావం తెలుపుతూ 14వ రోజు దీక్షలను నిమ్మరసం ఇచ్చి విరమింప చేశారు.

# వార్తా ప్రభ

## హైదరాబాద్

## “ఉత్తమ సేవ పతకం” అందుకున్న ట్రాఫిక్ ఎస్సై టీవీ రావు



**కూకట్ పల్లి, ఆగస్టు 16 (వార్తాప్రభ)**: సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో గురువారం జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో “ఉత్తమ సేవ పథకం మాదాపూర్ ట్రాఫిక్ ఎస్ఐ టీవీ రావు సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి ఐపీఎస్ చేతులమీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా మాదాపూర్ ట్రాఫిక్ ఎస్సై టీవీ రావు మాట్లాడుతూ సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి చేతుల మీదుగా ఉత్తమ సేవా పతకం అందుకోవడం చాలా సంతోషంకరమని హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి పతకం లు మరిన్ని రావాలని కోరుకుంటున్నా అన్నారు.

## నాయి బ్రాహ్మణుల ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**కూకట్ పల్లి ఆగస్టు 16 (వార్తాప్రభ)**: 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కూకట్పల్లి, కెపి హెచ్ బి కాలనీ రోడ్ నెంబర్ 1 లోని నాయి బ్రాహ్మణ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ ప్రెసిడెంట్ రమేష్ పన్నాడి నాయి జెండాను ఆవిష్కరించారు. జాతీయ గీతాన్ని ఆలపించారు. స్వాతంత్రం కోసం పోరాటం చేసి ప్రాణాలు అర్పించిన స్వాతంత్ర సమరయోధులను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. వారిని ఆదర్శంగా తీసుకొని నేటి యువత ముందుకు సాగాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ తాటిపాముల వెంకటేష్ నాయి, అధ్యక్షుడు మేడ్చల్ జిల్లా నరసింహనాయి, ఉపాధ్యక్షుడు భాస్కర్ నాయి, మాజీ అధ్యక్షులు స్వామినాయి, సతీష్ నాయి, వార్డు మెంబర్స్, నాయి బ్రాహ్మణులు తదితరులు పాల్గొన్నారు.

## కొలన్ హనుమంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 16 (వార్తాప్రభ)** : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాలు రైతు రుణమాఫీ చేసిన సందర్భంగా సీఎం పాలన దక్షతకు ఆకర్షితులై దుండిగల్ మాజీ సర్పంచ్ కావలి గణేష్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కొలన్ హనుమంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పేద ప్రజల కోసం రైతుల కోసం కృషి చేస్తున్న ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి,బొంగునూరి శ్రీనివాసరెడ్డి, బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, జక్కుల మల్లేష్ యాదవ్, ముత్యం రెడ్డి, మైసిగారి శ్రీనివాస్, ఆకుల ప్రేమ్, కుమార్ యాదవ్, శివకుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కార్యాలయంలో మువ్వన్నెల జెండాను ఎగురవేసిన ఎమ్మెల్యే



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 16 (వార్తాప్రభ)** : స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం నిర్వహించిన పంద్రాగస్టు జెండా పండుగ కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగరాజు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## వైసీపీని ఖాళీ చేయిస్తున్న టీడీపీ

వైసీపీకి ఏపీలో అధికారం పోయింది. అది కూడా ఘోరాతి ఘోరంగా జరిగింది. ప్రతిపక్ష హెూదాకు తగిన సీట్లు అయిన 18 సీట్లు కూడా రాని దుస్థితి ఏర్పడింది. టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చి రెండు నెలలు అయింది వైసీపీని గ్రౌండ్ లో లేకుండా పూర్తి స్థాయిలో ఖాళీ చేయిస్తున్న నేపథ్యం కనిపిస్తోంది.ఏ మాత్రం ఆలోచన లేకుండా వైసీపీకి చెందిన స్థానిక ప్రజాప్రతినిధులు అంతా చేరిపోతున్నారు. ఏపీలో వందకు పైగా మున్సిపాలిటీలు అలాగే 12 దాకా కార్పొరేషన్లు ఉన్నాయి. ఇందులో విజయవాడ విశాఖ కార్పోరేషన్లు పెద్దవి. అయితే విశాఖ కార్పోరేషన్ దాదాపుగా టీడీపీ హస్తగతం అయినట్లే.స్థాయీ సంఘం ఎన్నికల్లో పదికి పదిమంది సభ్యులను టీడీపీ కూటమి గెలిపించుకుంది. దాంతో పాటు వైసీపీ విశాఖ కార్పొరేషన్ లో మైనారిటీలో పడిపోయింది. దాంతో మేయర్ కూటమికే దక్కుతుంది. అలాగే చిత్తూరు, నెల్లూరు, ఒంగోలు కార్పోరేషన్లు టీడీపీ ఖాతాలో పడిపోతున్నాయి.ఏ మాత్రం ఒత్తిడి లేకుండానే వైసీపీకి చెందిన కార్పోరేటర్లు అంతా టీడీపీ వైపు క్యూ కడుతున్నారు. అధికార పార్టీలో ఉంటే మేలు అన్న తీరున ఈ చేరికలు కొనసాగుతున్నాయి. మరో వైపు చూస్తే మునిసిపాలిటీలకు మునిసిపాలిటీలు టీడీపీ వశం అవుతున్నాయి.మాచర్ల, హిందూపురంలలో దాదాపుగా మెజారిటీ కాపోరేటర్లు టీడీపీ బాటన పట్టారు. రానున్న రోజులలో మరిన్ని మునిసిపాలిటీలు టీడీపీ వైపు టర్న్ అవుతాయని అంటున్నారు. 2021లో ఏపీలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒక్క తాడిపత్రి తప్ప అన్ని మున్సిపాలిటీలు వైసీపీ గెలుచుకుంది. ఇపుడు సీన్ మొత్తం రివర్స్ అవుతోంది.అధికార పార్టీ లో చేరేందుకు ఉవ్విళ్లూరుతూ వైసీపీ కౌన్సిలర్లు కార్పోరేటర్లు ముందుకు సాగడం విశేషం. వచ్చిన వారిని వచ్చినట్లే కండువాలు కప్పి టీడీపీ చేర్చుకుంటోంది. మొత్తం మున్సిపాలిటీలు అన్నీ టీడీపీ ఖాతాలో పడతాయని అంటున్నారు. దీనికి మహా అయితే ఒకటి రెండు నెలల సమయం సరిపోతుంది అని అంటున్నారు.ఇది జరిగిన తరువాత స్థానిక సంస్థల చట్టానికి సవరణలు చేస్తారు అని అంటున్నారు. ఆ సవరణలు చేస్తే కనుక మేయరు చైర్మన్ల మీద అవిశ్వాసం పెట్టడానికి వీలు కుదురుతుంది. దాంతో ఈలోగానే బలం కూడదీసుకుని టీడీపీ ఒక వ్యూహం ప్రకారమే ముందుకు సాగుతోంది అని అంటున్నారు.పట్టణాలలలో చూస్తే కనుక గ్రౌండ్ లెవెల్ లో వైసీపీ కనిపిస్తుందా అన్నట్లుగా ఈ చేరికలు ఉంటున్నాయి. ఇది జరిగిన తరువాత రూరల్ లోనూ ఫోకస్ పెడతారు అని అంటున్నారు ఎంపీటీసీలు జెడ్పీటీసీల మీద కూడా ఫోకస్ పెడితే వారంతా అధికార టీడీపీ కూటమిలో చేరుతారు అని అంటున్నరు.దాంతో ఏపీలో ఉన్న జిల్లా పరిషత్ చైర్మన్లు అలాగే మండల పరిషత్తులు కార్పోరేషన్లు, మునిసిపాలిటీలు అన్నీ కూడా మరి కొద్ది నెలలలో మొత్తానికి మొత్తం కూటమి ఖాతాలో పడిపోవడం ఖాయమని అంటున్నారు. అంటే వైసీపీని గ్రౌండ్ లెవెల్ లో లేకుండా చేస్తే ప్రయత్నం అన్న మాట.స్థానిక ప్రజా ప్రతినిధులు ఉంటే పార్టీ బతుకుతుంది. వారే పార్టీ యాక్టివిటీని నిర్వహిస్తారు. కానీ వారంతా ఇపుడు టీడీపీలో చేరితే వైసీపీ మొదటి నుంచి వర్క్ స్టార్ట్ చేయాల్సి వస్తుంది. క్యాడర్ కూడా కకావికలం అవుతున్న వేళ ఒక ప్లాన్ ప్రకారమే వైసీపీని క్షేత్ర స్థాయిలో లేకుండా చేయాలన్నది టీడీపీ కూటమి చేస్తోంది అని అంటున్నారు.ఇక్కడ చిత్రమేంటి అంటే ఇంత జరుగుతున్నా వైసీపీ నుంచి ఏ మాత్రం ఆపే ప్రయత్నం చేయలేకపోవడం, పార్టీ నేతలు అంతా నియోజకవర్గాల స్థాయిలో సైలెంట్ అయిపోయారు. దాంతో ఎవరు ఏమిటో అర్ధం కాని పరిస్థితి. ఈ పరిణామాలు కూడా టీడీపీ కూటమికి ఎంతో ఉపకరిస్తునాయని అంటున్నారు. ఇదే కనుక జరిగితే వైసీపీ మళ్ళీ పార్టీ పుట్టిన నాటి పరిస్థితికి చేరుకుంటుందని అంటున్నారు. మరి మొదటి నుంచి పార్టీని బిల్డప్ చేయడం అంటే కష్టతరమైన వ్యవహారమే.అయితే గెలిచిన వారే వైసీపీ బలం కాదని, క్యాడర్ ప్రజలే అసలైన బలం అని వైసీపీ నేతలు చెబుతున్నారు. ప్రజలలో ఒక్కసారి మార్పు వచ్చి వైసీపీకి అనుకూలత పెరిగితే మళ్లీ పార్టీ పుంజుకోవడం ఏమంత కష్టం కాదు అన్నది ఆ పార్టీ పెద్దల ఆలోచనగా ఉంది అంటున్నారు

## భాగ్యవంతులు బాలలు



"ఇంటిలోన దీపాలు
కంటిలోన రూపాలు
చిన్నారులు కుసుమాలు
మింటిలోన మేఘాలు
పాల కడలి తరగలు
పూల తోట సొగసులు
పసి పిల్లల హృదయాలు
చూడ "కాంతి కిరణాలు"
ముత్యాల హారాలు
మమతల తోరణాలు
పిల్లల నోటి మాటలు
సత్యాల కాగడాలు
విప్పారిన మల్లెలు
అందాల హరివిల్లులు
భారతమ్మ పుత్రులు
అందరికీ మిత్రులు
కాబోయే పౌరులు
కాపాడే వీరులు
కన్నవారి కానుకలు
ఉన్న ఊరు ప్రేమికులు
ఇల ఆశాజ్యోతులు
కల నెరవేర్చు యోధులు
బాలలు బంగారము
వేల కొలది శుభములు"

**గద్వాల సోమన్న**

9966414580

## పోలంపల్లి మున్నేరు డ్యాము ను పరిశీలించిన శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య

**వత్సవాయి ఆగస్ట 16 (వార్తప్రభ)**ఈ మధ్యకాలంలో వచ్చిన వరదకు గతంలో పోసిన ఇసుక కట్టలు తెగటవే కాక లంకప్రాంతం కూడా తెగి ఏటి ప్రవాహం అంతా కిందకి పోతుంది.



ఈ విషయాన్ని స్థానిక నాయకులు మరియు రైతులు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య దృష్టికి తీసుకురాగా శుక్రవారం జగ్గయ్యపేట నియోజకవర్గం, వత్సవాయి మండలం పోలంపల్లి మున్నేరు డ్యామును రైతులు,స్థానిక నాయకులు మరియు అధికారులతో కలిసి తాతయ్య పరిశీలించారు.ఈ సందర్భంగా గండినీ పూడ్చమని, తెగిపోయిన లంక భాగాన్ని పూడిపించమని రైతులకు సకాలంలో సాగినీరు అందజేయాలని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అందుకు తగిన నిధులు మంజూరు చేయిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో వత్సవాయి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు, అధికారులు జేఈ, డీఈ మరియు వివిధ హెూదాలో ఉన్న నాయకులు, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్ ను పునః ప్రారంభించిన మంత్రి కొల్లు



**మచిలీపట్నం, ఆగస్టు 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పేదల ఆకలి తీర్చడానికి అన్న క్యాంటీన్లు ఎంతగానో తోడ్పడుతున్నాయని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఆబ్కారి శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం నగరంలోని మూడు స్తంభాల సెంటర్ వద్ద పునరుద్ధరించిన అన్న క్యాంటీన్ ను రాష్ట్ర మంత్రివర్యులు మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి, మాజీ పార్లమెంటు సభ్యులు కొనకల్ల నారాయణరావులతో కలిసి పునః ప్రారంభించారు. పూజల అనంతరం మంత్రివర్యులు టెంకాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి అన్న క్యాంటీన్లోకి ప్రవేశించి ఎంపీ తో కలసి లబ్ధిదారులకు అల్పాహారం వడ్డించారు.తదుపరి మంత్రివర్యులు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ గతంలో 2014-19 లో తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటీన్లు ప్రారంభించి పేదవారికి ఐదు రూపాయలకే మూడు పూటల ఆహారం అందించి ఆదుకుందన్నారు. గత జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అన్న క్యాంటీన్ లను రద్దు చేసి



కొన్నింటిలో సచివాలయాలు పెట్టినా మరికొన్నింటిని అలాగే వదిలేయడంతో అసాంఘిక కార్యకలాపాలు జరిగే పరిస్థితి నెలకొంది..మళ్లీ మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్న క్యాంటీన్లను పునః ప్రారంభించుకోవడం చాలా ఆనందంగా ఉ ందన్నారు. గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు వారి సతీమణి నారా భువనేశ్వరి తో కలిసి గుడివాడలో అన్న క్యాంటీన్ ను పునః ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా 100 అన్న క్యాంటీన్లు ప్రారంభించాలని సంకల్పించామన్నారు. ఇందులో భాగంగానే ఈ శుక్రవారం అన్ని ప్రాంతాల్లో అన్న క్యాంటీన్లను పునః ప్రారంభిస్తున్నామన్నారు. అదేవిధంగా మచిలీపట్నం నగరానికి చెందిన డాక్టర్ బృందావనం ధన్వంతరి ఆచారి ముందుకు వచ్చి ప్రతి సంవత్సరం ఆగస్టు 15వ తేదీన ఒక లక్ష రూపాయలు ఇస్తామని ప్రకటిస్తూ లక్ష రూపాయల చెక్కును అందజేశారన్నారు. నగరంలో కొల్లు ఫౌండేషన్ ద్వారా అన్న క్యాంటీన్ నడిపామన్నారు పేదలకు స్వచ్ఛమైన రుచికరమైన భోజనం అందిస్తున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలసౌరి మాట్లాడుతూ పేద ప్రజల కోసం ఏర్పాటుచేసిన కార్యక్రమం అన్న క్యాంటీన్ అని పేదవారు హెూటల్కు వెళ్లి భోజనం చేయాలంటే 75 రూపాయల నుంచి వంద రూపాయలు ఖర్చు అవుతుందన్నారు. అటువంటిది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేద ప్రజల కడుపు నింపడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు రాష్ట్రంలో 200 కు పైగా అన్నా క్యాంటీన్లు ప్రారంభించి ప్రతి రోజు కొన్ని వేల మంది నుంచి రాబోయే రోజుల్లో కొన్ని లక్షల మందికి ఆకలి తీర్చే కార్యక్రమం అన్నారు.తన పార్లమెంటు నియోజకవర్గంలోని గుడివాడలో అన్న క్యాంటీన్ తొలుత ప్రారంభించడం శుభసూచకమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ బాబా ప్రసాద్, స్థానిక నాయకులు బండి రామకృష్ణ, డాక్టర్ బృందావనం ధన్వంతరిఆచారి, మాదివాడ రాము, హరే కృష్ణ ఫౌండేషన్ ట్రస్ట్ అక్షయపాత్ర సమన్వయకర్త ఆషి బాబు, తదితర అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

## జాతీయ చేతిరాత పోటీల్లో సత్తా చాటిన ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు

■ విజేతలుగా నిలిచిన అర్జున్, లక్ష్మీ కావ్య, దన్విక్, ముకుంద ప్రియ









**విజయవాడ, ఆగస్టు 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జాతీయ స్థాయి చేతిరాత పోటీల్లో ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు సత్తా చాటారు. నేషనల్ బెస్ట్ హ్యాండ్ రైటింగ్ కెప్టెన్ గా విశాఖ జిల్లా కలెక్టర్ కుమారుడు ఏ. అర్జున్ సీనియర్ లెవెల్ లో గెలుపొందారు. ఎన్ఆర్ఐ నేషనల్ హ్యాండ్ రైటింగ్ అకాడమీ, అమ్మ ఒడి హ్యాండ్ రైటింగ్ , అఖిల భారత హ్యాండ్ రైటింగ్ ట్రైనర్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ పోటీలు జూలై 14వ తేదీ ఆన్ లైన్ విధానంలో జరిగాయి. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జాతీయ చేతిరాత పోటీలను నిర్వహిస్తారని చేతిరాత నిపుణులు షేక్ మహబూబ్ హుస్సేన్ ఒక ప్రకటనలో తెలిపారు. సుమారు మూడు లక్షల మంది పైగా విద్యార్థులు హ్యాండ్ రైటింగ్ పోటీలకు హాజరుకాగా, జాతీయ స్థాయిలో సీనియర్ విభాగంలో రెండు, జూనియర్ విభాగంలో రెండు స్థానాలు ఆంధ్రప్రదేశ్ దక్కించుకుంది. సీనియర్ స్థాయులో ఏలూరు జిల్లా, కైకలూరు నేషనల్ హైస్కూల్లో చదువుతున్న సిహెచ్ లక్ష్మి కావ్య వండర్ ఆఫ్ బెస్ట్ హ్యాండ్ రైటింగ్ విభాగంలో మొదటి స్థానం సాధించారు. జూనియర్ స్టాయులో విజయవాడ, ఎన్ ఎస్ ఎం స్కూల్లో ఐదవ తరగతి చదువుతున్న అభిరామ దన్విక్ మొదటి స్థానాన్ని, నిర్మల హైస్కూల్లో 8వ తరగతి చదువుతున్న బొప్పన ముకుంద ప్రియ తృతీయ స్థానాన్ని సాధించారు. ఈ క్రమంలో జాతీయ స్థాయు 13 స్థానాల్లో నాలుగు స్థానాలు ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు దక్కించు కోగలిగారు. విజేతల్లో అర్జున్ , అభిరామ ధన్విక్, ముకుంద ప్రియలకు జాతీయ చేతరాత నిపుణులు భువనచంద్ర శిక్షణ ఇచ్చారు. జాతీయ స్థాయిలో గెలుపొందిన విద్యార్థులకు అతిత్వరలో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా అవార్డులను అందచేయడం జరుగుతుందని హుస్సేన్ తెలిపారు

## అమ్మవారికి శ్రావణ మాస ప్రత్యేక పూజ కార్యక్రమం!!!

### నైవేద్యాలు సమర్పించిన భక్తులు!!!



**మచిలీపట్నం ఆగస్టు 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కృతివెన్ను మండలం మునిపెడ లో పాటిమీద వేంచేసిన పోతురాజు, పోలేరమ్మ అమ్మవారి జాతరను ఘనంగా నిర్వహించారు. అత్యంత వైభవంగా వరలక్ష్మీ వ్రతం, శ్రావణ శుక్రవారం కావడంతో మహిళ భక్తులు పెద్ద ఎత్తున మొక్కులు చెల్లించుకున్నారు. మచిలీపట్నం కాసాని గూడెం చెందిన భక్తులు కుటుంబ సమేతంగా వేడి నైవేద్యాలతో పాటు అమ్మవారికి సారే ను సమర్పించారు. వేదమంత్రాల ఉచ్చరణతో గ్రామంలో మంగళవాద్యాల నడుమ అమ్మవారికి ప్రత్యేకం గా పూజా కార్యక్రమంను నిర్వహించారు. గ్రామంలో ఒక్కసారిగా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. పూజారి భక్తుల కోసం అమ్మవారి శకునాన్ని వివరించారు. జాతర అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ మునిపెడ లోని పోలేరమ్మ జాతర ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహిస్తామని, ప్రతి శుక్రవారం మహిమగల అమ్మవారు భక్తుల కోరుకునే కోర్కెలను తీరుస్తారని నమ్మకం. ఈ కార్యక్రమంలో భక్తులు గణేష్ కుమార్, శైలజ, దత్తు, బెజవాడ వెంకట ప్రతాప్ దంపతులు, కామన్ వెంకట్రావు దంపతులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## డాక్టర్ ఫర్హీన్ కు ఉత్తమ వైద్యాధికారి అవార్డు

**ఇబ్రహీంపట్నం ఆగస్టు 16( వార్తా ప్రభ ప్రతినిధి):-** ఇబ్రహీంపట్నం



ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిని డాక్టర్ సయ్యద్ ఫర్హీన్ కు ఉత్తమ డాక్టర్ గా అవార్డు లభించింది .విజయవాడలో జరిగిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.సృజన ఈ ప్రతిభా అవార్డును అందజేశారు.సేవా దృక్పథం ,వృత్తి పట్ల అంకిత భావం కలిగినటువంటి డాక్టర్ ఫర్హీన్ కు అవార్డు రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.ఇబ్రహీంపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది సమిష్టి కృషి వలనే ఈ గౌరవం దక్కిందని, భవిష్యత్తులో మరింత బాధ్యతగా వ్యవహరించేందుకు ప్రోత్సహించే విధంగా అవార్డు లభించడం సంతోషకరమని ఈ సందర్భంగా డాక్టర్ ఫార్హీన్ తెలిపారు.

## సర్దార్ గౌతు లచ్చన్నకు మంత్రి కొల్లు రవీంద్ర ఘన నివాళి!!!



**మచిలీపట్నం ఆగస్టు 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం శుక్రవారం సాహసానికి కార్యదక్షతకు నాయకత్వానికి నిలువెత్తు నిదర్శనం సర్దార్ గౌతు లచ్చన్న అని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు ,ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. సర్దార్ గౌతు లచ్చన్న జయంతి సందర్భంగా ఎంపీ వల్లభనేని బాలశౌరి, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కొనకళ్ల నారాయణతో కలిసి లచ్చన్న విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. చదువుకునే రోజుల్లోనే గాంధీజీ పిలుపునకు ఆకర్షితుడై స్వాతంత్ర్యోద్యమంలోకి దూకారు.ఉప్పు సత్యాగ్రహానికి ప్రభావితుడై బారువ సమీపంలో ఉప్పు తయారుచేసి ఆ డబ్బుతో ఉద్యమాన్ని నడిపించారు. విదేశీ వస్తు బహిష్కరణోద్యంలో పాల్గొని అందరూ చూస్తుండగానే వేసుకున్న దుస్తులు నడిరోడ్డుపై విడిచి కాల్చి బుగ్గిచేశారు. జమిందారీ వర్గాలకు వ్యతిరేక పోరాటం నడిపించారు. స్వాతంత్ర్యోద్యమం ఊపిరిగా నడిచిన నాయకుడిగా నిలిచారు. దేశంలో పటేల్ తర్వాత సర్దార్ బిరుదుపొందిన ఏకైక వ్యక్తి. ఈ కార్యక్రమంలో జనసేన నాయకుడు బండి రామకృష్ణ, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు సత్యనారాయణ, బీసీ నాయకులు కొనకళ్ళ జగన్నాధ రావు తదితరులు పాల్గొన్నారు

## ప్రజల ఇచ్చే అర్జీలను త్వరితగతిన పరిష్కరించండి

### బిజెపి మండల అధ్యక్షులు గుండాల విజయభాస్కర్ రెడ్డి



**చేజర్ల ఆగష్టు 16 (వార్తాప్రభ)** మండల తహాశీల్దారు ఏవి రమణ రావు చేజర్ల తాహాశీల్దారు కార్యాలయంలో ఇటీవల నూతన బాధ్యతలు చేపట్టిన సందర్భంగా చేజర్ల మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గుండాల విజయభాస్కర్ రెడ్డి శుక్రవారం వారిని మర్యాద పూర్వకంగా వారి కార్యాలయంలో కలిసి వారిని సన్మానించడం జరిగినది. అనంతరం వారిరువురు కొంచెం సేపు మండల సమస్యలపై ఇష్ట గోష్టిగా చర్చించుకున్నారు. ముఖ్యంగా ప్రజలు ఎదుర్కొంటున్న రెవిన్యూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని బిజెపి మండల అధ్యక్షులు గుండాల విజయ బాస్కర్ రెడ్డి కోరారు.గతంలో అనేక సమస్యలుపై అర్జీలు ఇవ్వడం జరిగినదని అప్పటి సదరు అధికారి త్వరితగతిన సమస్యలు పరిష్కారించరించ లేకపోయారని తెలిపారు.

## డీజీపీని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే ఉగ్ర

**కనిగిరి ఆగస్టు 16 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి డిజిపి ద్వారకాతిరుమలరావును శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి డిజిపితో మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అకృత్యాలు, బాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్న దుండగులకు కఠినంగా శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.



# కోపరేటివ్ లో అవకతవకలు

## కొత్త నియమాకాలలో అనుమానాలు

## అంతా ఆయన కనుసన్నంలోనే




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కొత్తగూడెం కోపరేటివ్ సొసైటీలో గత ప్రభుత్వ పాలకుల హయాంలో సొసైటీలో పని చేస్తున్న కొందరిని పర్మినెంట్ చేయుటకు నాటి ప్రభుత్వం ఓ జీవోను విడుదల చేయగా కొత్తగూడెం సొసైటీలో పనిచేస్తున్న వారిని వారి పనితీరు ఆధారంగా ప్రభుత్వంలో నియామక పత్రాలను అందజేశారు ఆ సంఘములో పనిచేస్తున్న అందరికీ సమపాలలో తగిన న్యాయం చేయకుండా తనకు సంబంధించిన వ్యక్తులకు మాత్రమే ప్రభుత్వ నియామక పత్రాలను అందజేశారట? ఈ మధ్యకాలంలో కొత్తగూడెం కోపరేటివ్ సంఘములో జరుగుతున్న కొన్ని విషయాలపై ఓ వ్యక్తి సమాచారం అడగగా అతనిని బెదిరించి భయభ్రాంతులకు గురిచేసినారట? ఆ సంఘ పెద్ద పనితీరుతో సంఘములోని కొందరు సభ్యులు పెదవి విరుపుగా మాట్లాడుకుంటున్నారట ఆ సంఘములోని కార్యదర్శి నామమాత్రపు విధుల నిర్వహణ నిర్వహిస్తూ సంఘం పెద్ద సారు నాలుక మాటన నిలుస్తున్నారట ఆ సంఘములో జరిగిన నియామకాలపై పూర్తి సమాచారం మరుసటి కథనంలో (వార్తా ప్రభ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, (ప్రతినిధి)

# అన్న క్యాంటీన్ ను ప్రారంభించిన తెలుగుదేశం నాయకులు

**జగ్గయ్యపేటఆగస్టు 16 (వార్తప్రభ)**పట్టణంలో కమలహాలు సెంటర్ నందు స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులు మరియు అధికారులతో కలిసి ఎన్టీఆర్ జిల్లా



తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్ ,శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య రిబ్బన్ కట్ చేసి అన్న క్యాంటీన్ ను ప్రారంభించారు. అనంతరం అన్న క్యాంటీన్లో వారి చేతులు మీదుగా అందరికీ టిఫిన్ వడ్డించి, వారితో కలిసి టిఫిన్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పెద్దలు మాట్లాడుతూ పేదల ఆకలిని తీర్చే అన్న క్యాంటీన్ లను తిరిగి ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. రూ.5 కే భోజనంతో కూలీలు, కార్మికులు, పేదలకు లబ్ధి చేకూరుతుందన్నారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయుడు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నారని చెప్పారు అందులో భాగంగానే అన్నా క్యాంటీన్లను ప్రారంబించారని తెలిపారు. పేదలకు అన్నం పెట్టి కడుపు నింపే మంచి కార్యక్రమాన్ని వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేదలపై కక్ష సాధింపుతో రద్దు చేశారని అన్నారు. పేదలకు కేవలం రూ. 5 కే ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం రాత్రి భోజనం ఇస్తామని చెప్పారు పేదలు ఇంట్లో భోజనం వండుకోలేని వారికి ఈ అన్న క్యాంటీన్లో చాలా ఉపయోగకరంగా ఉంటాయన్నారు. అక్షయపాత్ర సంస్థ వారు కేవలం సర్వీస్ ఛార్జీలు తీసుకుని ఉచితంగా భోజనం పెడుతున్నారని చెప్పారు. ఒక్కొక్క అన్న క్యాంటీన్ ద్వారా రోజుకు ఎంతోమంది ఆకలి తీర్చుతుందన్నారు. కేవలం సంక్షేమ పథకాలను ప్రచారం చేసుకుని రాజకీయ లబ్ధి పొందుదామని చూసిన జగన్మోహన్ రెడ్డికి ప్రజలు సరైన బుద్ధి చెప్పారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు మరియు అధికారులు అన్న క్యాంటీన్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సాగునీరు అందించాలి -శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



**జగ్గయ్యపేట ఆగస్టు 16 (వార్తప్రభ)**మండలం, బలుసుపాడు గ్రామంలో రైతులు పంట పొలాలకు నీరు అందక వారి సమస్యలను శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య దృష్టికి తీసుకురాగా తక్షణమే స్పందించిన తాతయ్య గ్రామ రైతులు మరియు నాయకులతో కలిసి గ్రామంలో పర్యటించి కాలువను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతుల స్వచ్ఛందంగా చందాలు వేసుకొని కాలువ పూడిక తీయించారు కానీ మెయిన్ కెనాల్ నుంచి నీరు రావడం లేదు. మెయిన్ కెనాల్ లో తూటికాడ, రిబ్బన్ నాచు, జున్నుగడ్డి బాగా పెరిగి నీటి ప్రవాహానికి అడ్డుపడుతున్నాయి నీటి ప్రవాహం తగ్గడం వలన రైతుల పంటలకు సరిపడా నీరు అందకపోవడంతో ఇబ్బంది పడుతున్నారు. ఈ సందర్భంగా కాలువలో జంగిల్ ,తూటి కాడ, రెబ్బీన్ నాచు జున్నుగడ్డి తొలగించి సకాలంలో రైతులకు సాగునీరు అందించాలని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు కానూరి కిషోర్ మరియు గ్రామ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# అనారోగ్య కారణాలతో మహిళ ఆత్మహత్యాయత్నం

**ధర్మవరం ఆగస్టు 16 (వార్తా ప్రభ ప్రతినిధి)**: ధర్మవరం పట్టణం శివానగర్ కు చెందిన విజయలక్ష్మి శుక్రవారం గుర్తుతెలియని మాత్రలు అధిక మొత్తంలో మింగి ఆత్మహత్య ప్రయత్నం చేసింది. విజయలక్ష్మిని కుటుంబ సభ్యులు ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విజయలక్ష్మికి కొంతకాలంగా ఆరోగ్యం సరిగా లేక తనలో తాను మదన పడుతూ ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. ధర్మవరం ఒకటో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# తెలుగు నాడు విద్యుత్ కార్మిక సంఘంలో చేరికలు

## కండువా కప్పి ఆహ్వానించిన జంపాల సీతారామయ్య

**ఇబ్రహీంపట్నం ఆగస్టు 16, (వార్తా ప్రభ ప్రతినిధి):**–కార్మికులకు అండగా నిలబడే ఏకైక యూనియన్ తెలుగు నాడు విద్యుత్ కార్మిక సంఘం మాత్రమే తెలిపారు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మరియు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య.వైయస్సార్ విద్యుత్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (కె – 319) ను తెలుగు నాడు కాంట్రాక్ట్ కార్మిక సంఘం (కె – 215) లో విలీనం చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 25 మంది కార్మికులతో వైయస్సార్ విద్యుత్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు షేక్ జానీ షరీఫ్ తెలుగు నాడు కాంట్రాక్ట్ కార్మిక సంఘం లో చేరారు. వారిని జంపాల సీతారామయ్య కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎల్లప్పుడూ కార్మికులకు అండగా ఉంటూ, కార్మిక సమస్యలపై పోరాటం చేస్తున్న యూనియన్ నాయకులను అభినందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కార్మికుల పక్షపాతి అని తప్పకుండా వారి సమస్యలను పరిష్కరించి వారికి అండగా నీకు తెలిపారు. స్థానిక శాసనసభ్యులు వసంతం కృష్ణ ప్రసాద్ కూడా కార్మికుల సమస్యలపై పలుమార్లు చర్చలు జరిపారని వారికి తప్పకుండా న్యాయం చేస్తారని అన్నారు. తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు పర్వతనేని సాంబశివరావు మాట్లాడుతూ 1998లో కాంట్రాక్ట్ కార్మికులను నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్మినెంట్ చేశారని, మరల ఇప్పుడు కాంటాక్ట్ కార్మికులను తెలుగుదేశం ప్రభుత్వమే చంద్రబాబు నాయుడు పెర్మనెంట్ చేసేలాగా కృషి చేస్తామని, కాంట్రాక్ట్ కార్మికులకు అన్నివేళలా అండగా ఉంటామని తెలిపారు. జానీ షరీఫ్ మాట్లాడుతూ 2018 వ సంవత్సరములో నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 110 శాతం వేతనాలు పెంచి కాంట్రాక్ట్ కార్మికులకు మెరుగైన వేతనాలను ఇచ్చినారు కానీ గత ప్రభుత్వం కాంట్రాక్ట్ కార్మికులను పర్మనెంట్ చేస్తామని ఇచ్చి మోసం చేసిందని, కార్మికుల కనీస అవసరాలు తీర్చుటలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఎల్లప్పుడు కార్మికుల పక్షాన పోరాడే తెలుగు నాడు లో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్ అభ్యర్థి చెన్నుబోయిన చిట్టి బాబు, అధ్యక్షులు రామినేని రాజశేఖర్, కౌన్సిలర్ చుట్టకుదురు శ్రీను,తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు పర్వతనేని సాంబశివరావు, రాష్ట్ర జెన్కో అధ్యక్షులు కేతు మధుసూదన్ రెడ్డి,ప్రాంతీయ అధ్యక్షులు ఆలపాటి శివనాగేశ్వరరావు, కుమార్ దర్శనపు, ప్రధాన కార్యదర్శి మందడపు దుర్గారావు, జొన్నలగడ్డ రాజేష్, ఆకునూరి రత్న శేఖర్, బెజవాడ వెంకటేశ్వరరావు, కైలే విజయ్ కుమార్, కార్మికులు పాల్గొన్నారు.

# తిరుపతమ్మ తల్లి చల్లని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

## – గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు



**గన్నవరం, ఆగస్టు 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తిరుపతమ్మ తల్లి చల్లని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు కోరారు . కృష్ణాజిల్లా గన్నవరం నియోజకవర్గం పాత గన్నవరంలోని శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ ఆలయంలో శ్రావణ మాస ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి . తొలుత గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు అమ్మవారి కి ప్రత్యేక పూజలు చేసారు . అనంతరం ఉత్సవాలను ప్రారంభించారు. డీజేలు, తీన్మార్ డబ్బులు , కోలాట బృందాలతో అమ్మవారి ఆలయ ప్రాంగణం పండుగ శోభ సంతరించుకుంది . భక్తులు ఆలయ ప్రాంగణంలోని అమ్మవారికి పూజలు నిర్వహించి పొంగళ్ళు సమర్పించారు. ఉత్సవాలలో భాగంగా భక్తులు పలు ప్రాంతాల్లో గ్రామోత్సవం కోసం ఏర్పాటు చేసిన ఉత్సవ ప్రభలను ఎమ్మెల్యే వెంకట్రావు సందర్శించి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శాసనసభ్యునిగా ఎన్నికైన తర్వాత మొదటిసారి ఈ ఉత్సవాలను ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు . అమ్మ వారి చల్లని ఆశీస్సులతో... ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో గన్నవరం నియోజకవర్గాన్ని బెస్ట్ నియోజక వర్గంగా పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కంభంపాటి బాల నరేష్ , రంగ బాబు , జాస్తి శ్రీధర్ , జాస్తి వేంకటేశ్వర రావు , రంగ బాబు , సుధీర్ , యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చిల్లకల్లు గ్రామం లో ఘనంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు



**జగ్గయ్యపేట ఆగస్టు 16 (వార్తప్రభ)**శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం పురస్కరించుకొని చిలకల్లు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ గోపయ్య సమేత తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానంలో సురుగుల దుర్గమ్మ ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు ముత్తయిదువులు. ఈ కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించి అనంతరం తీర్థప్రసాదాలు సేకరించారు.

# 'పోలీస్ వెల్ఫేర్ డే" కార్యక్రమంలో "21" ఫిర్యాదులను స్వయంగా స్వీకరించిన పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డి.జి.పి. సి.హెచ్.ద్వారకాతిరుమల రావు ఉత్తర్వుల మేరకు పోలీస్ సిబ్బంది సంక్షేమందృష్ట్యా ప్రతి శుక్రవారం పోలీస్ కమిషనర్ వారి కార్యాలయం లో పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కమిషనర్ కార్యాలయం లో పోలీస్ వెల్ఫేర్ డే" కార్యక్రమాన్ని పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు నిర్వహించారు. ఈ పోలీస్ వెల్ఫేర్ డే నందు పోలీస్ సిబ్బంది నుండి బదిలీలు, సర్వీసుకు సంబంధించిన వివిధ సమస్యల పై వచ్చిన 21 ఫిర్యాదులు గురించి వారితో కమిషనర్ స్వయంగా మాట్లాడి వాటిని సత్వరం పరిష్కరించవలసినదిగా సంబంధిత సిబ్బందికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా శుక్రవారం నిర్వహించే పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమాన్ని సిబ్బంది స్వయంగా తమ సమస్యలను విన్నవించిన వెంటనే వాటిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, కావున పోలీస్ సంక్షేమం దృష్ట్యా నిర్వహించే ఈ పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమాన్ని అవసరం ఉన్న పోలీస్ సిబ్బంది ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నగర పోలీస్ కమిషనర్ తెలియజేశారు.

# శ్రామిక నగర్ పాఠశాల ఆవరణలో మెరక పనులు



**ఇబ్రహీంపట్నం ఆగస్టు 16 (వార్తా ప్రభ ప్రతినిధి)**: – కొండపల్లి శ్రామిక నగర్ (కొత్త గేటు) మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల ప్రాంగణాన్ని జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణా జిల్లా ఉపాధ్యక్షుడు, సెంట్రల్ ఆంధ్రా జోన్ కో – కన్వీనర్ బొళియశెట్టి శ్రీకాంత్ శుక్రవారం మెరక చేయించి తన మంచి మనసును చాటుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆయన పాఠశాల విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆవరణలో గోతులు ఉండి విద్యార్థులు కిందపడి గాయాలపాలవుతున్నట్లు హెచ్ఎం ఆయనకు వివరించడంతో చలించారు. ఆవరణను మెరక చేయిస్తానని హామీ ఇచ్చారు. మరుసటి రోజే ఆయన ఆరు ట్రాక్టర్ల డస్ట్ తోలించి స్వయంగా ఆవరణలో పరిచి మెరక చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ శ్రామిక నగర్ పాఠశాలలో 170 మంది విద్యార్థులు చదువుకుంటున్నారని చెప్పారు. ఆవరణ సరిగా లేక ఆటలు ఆడేటప్పుడు కిందపడి గాయపడుతున్న విషయం తెలియడంతో బాధ కలిగించిందన్నారు. డస్ట్ తో మెరక చేసేందుకు స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు, యువత సహకరించారని తెలిపారు. ఈ పాఠశాల మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అడిగిన వెంటనే స్పందించి ఆవరణను మెరక చేయించిన శ్రీకాంత్ కు హెచ్ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

# అనంతపురంలో ఘనంగా ఏపీజీఈఏ వార్షికోత్సవం

**అనంతపురం ఆగస్టు 16 (వార్తా ప్రభ ప్రతినిధి)**: అనంతపురం వేదికగా ఆగష్టు 16 ఏపీజీఈఏ ప్రభుత్వ గుర్తింపు వార్షికోత్సవం సందర్భంగా స్థానిక కార్యాలయంలో శుక్రవారం జిల్లా అధ్యక్షులు గోపికృష్ణ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. అలాగే నాయకులు కలిసి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శ్రీరాము నాయక్, మహిళా అధ్యక్షురాలు సాంబశివమ్మ, ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం సభ్యులు లక్ష్మీనారాయణలు పాల్గొన్నారు

# జిల్లా స్థాయిలో బెస్ట్ కండక్టర్ గా పసుపులేటి శ్రీనివాసరావు

**జగ్గయ్యపేట ఆగస్టు 16 (వార్తప్రభ)**ఏపీఎస్ఆర్టీసీ జగ్గయ్యపేట డిపోలో



కండక్టర్ గా పనిచేస్తున్న పసుపులేటి శ్రీనివాసరావు అత్యధిక ప్రతిభ కనపరిచినందుకు జిల్లా స్థాయిలో బెస్ట్ కండక్టర్ గా ఎన్నికై ఆగస్టు 15న విజయవాడ పోలీస్ పేరెడ్ గ్రౌండ్స్ నందు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ సృజన చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. శ్రీనివాస రావు బెస్ట్ కండక్టర్ గానే కాదు కార్మిక సంఘ నాయకుడుగా ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి గా కూడా పనిచేస్తూ ఉద్యోగుల సమస్యల పట్ల నిరంతరం స్పందిస్తూ ఉద్యోగులకు అందుబాటులో ఉండేవారు. ఆయనను జగ్గయ్యపేట డిపో యూనియన్ నాయకులు, సభ్యులు డిపోలోని ఉద్యోగులు, అధికారులు అందరూ అభినందించారు.

# ఎమ్మెల్యే వసంత కు సాయిబాబా గుడి నిర్మాణ కమిటీ సత్కారం



**ఇబ్రహీంపట్నం ఆగస్టు 16,(వార్తా ప్రభ ప్రతినిధి):**–కొండపల్లి పట్నంలో బీ కాలని వద్ద నిర్మాణం అవుతున్న శ్రీ షిరిడి సాయిబాబా గుడి నిర్మాణ కమిటీ సభ్యులు శుక్రవారం నాడు మైలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. సూఫీ మత గురువులు అల్తాఫ్ బాబా ఆధ్వర్యంలో గుడి నిర్మాణ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే వసంత ను శాలువా మరియు కొండపల్లి బొమ్మ ఇచ్చి సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ గుడి నిర్మాణానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అల్తాఫ్ బాబా మాట్లాడుతూ మతసామరస్యానికి ప్రతీకగా నిర్మాణం అవుతున్న గుడికి సహకారం అందించాలని, అదేవిధంగా కొండపల్లిలోని డాక్టర్ ఎన్ టి టి పి ఎస్ వాటర్స్ పక్కన ఉన్న శివాలయం కు ఎన్టిటీపిఎస్ నుండి విద్యుత్ అందించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే తప్పకుండా గుడి నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని, ఎన్టిటీపిఎస్ అధికారులతో మాట్లాడి శివాలయం విద్యుత్ సరఫరా అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడి నిర్మాణ కమిటీ సభ్యులు మరియు కౌన్సిలర్ అడపా వెంకయ్య,రాంబాబు, కోనంకి రవి,కోనంకి నాగరాజు, జమలమ్మ,జవహర్లాల్‌చట్టు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# బాంగ్లాదేశ్ లో హిందువుల పై జరిగే మారణకాండకునిరసనగా కొవ్వొత్తులర్యాలీ



**తొర్రూర్ ఆగస్టు 16 (వార్తా ప్రభ)** బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ తొర్రూర్ పట్టణంలో హిందూ సంఘం ఐక్యవేదిక ఆధ్వర్యంలో దాడుల్లో మరణించిన హిందువులకు నివాళులర్పి పట్టణంలో ర్యాలీని గాంధీ సెంటర్ మీదుగా బస్టాండ్ వరకు నిర్వహించి అమరవీరుల స్థూపం వద్ద ఇరవై నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ బంగ్లాదేశ్లో మైనార్టీగా ఉన్న హిందువులపై మూకుమ్మడి దాడులు చేస్తూ మారణకాండము సృష్టించారని చాటాల్సిన అవసరం ఏర్పడిందని వారు అన్నారు హిందూ ఐక్య వేదిక పిలుపుమేరకు జిల్లా వ్యాప్తంగా బందులో భాగంగా నేడు వ్యాపార సంస్థలు హోటల్లు బంధువులు పాటించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కస్తూరి పులేందర్ వివిధ సంఘాల బాధ్యులు ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ మచ్చ సురేష్ బాధ్యులు తోట శ్రీనివాస్ రాంబాబు పస్తం సాంబ తుర్పాటి వెంకటేశ్వర్లు తూర్పాటి మెండిస్,అలిషేరు రవి, రాజస్థాన్ యువ మంచ్ కేవ్ సింగ్,జబ్బర్ సింగ్, సంతోష్ శర్మ, శివకుమార్, హరిబాబు, జంజీరాల నాగరాజు,మెరుగు రమేష్, గోశాల అధ్యక్షులు దారం కుమారస్వామి, ఆర్గనైజేషన్ అధ్యక్షులు కర్ర అశోక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాల్లాంటి సత్యాలు




పరుల సొమ్ము పాపము
ఆశిస్తే శాపము
వర్ధిల్లదు జీవితము
రాదు ఆశీర్వాదము
పేదోళ్ల కడుపులను
ఎప్పుడు కొట్టరాదు
వారికున్న స్థలాలను
కబ్జా చేయరాదు
నీచము దౌర్జన్యము
చెరుపును దుర్మార్గము
వదిలినచో క్షేమము
ఉండదోయి! క్షామము
కష్టార్జితము మేలు
కొంచెం ఉన్న చాలు
భగవంతుని దీవెనలు
ఉండును కోకొల్లలు

**-గద్వాల సోమన్న**
9966414580

# ఓ తారా!.. ఇలా రా...




ఎలా మొదలైందో జీవితం... ఆడుతూ పాడుతూ అల్లరిగా తిరుగుతూనే వెూయలేని జ్ఞాపకాల భారంతో హృదయం వెల్లువై జలతారు సంగీతంలా చిన్న తీగె ఏదో తెగి ఇబ్బంది పెడుతున్నట్టు ఓ సినిమాలా అనిపిస్తుంది. కలల పొగ మాటున దాగిన అసంద్గిగ్ద అందానికి దూరమైనట్టు నిన్నటి జారిన జ్ఞాపకాలు ఓ నిశ్చల చెరువులో పడిన రాయిలాగా సున్నిత గాయాల తరంగాలు మన మానస సరోవరం తీరానికి మళ్ళీ మళ్ళీ వచ్చి తగులుతూనే ఉన్నాయి. మనసుకు రెక్కలొచ్చి ఎగిసే వయసులో కావ్యం లా సాగిన ప్రణయ ఋతురాగాలు కోట గోడలపై చెక్కిన శిల్పాల వోలె శిధిలమైనా కూడా వింత అందంతో నిలవేస్తాయి. అప్పుడప్పుడు మన చరిత్రను గుర్తు చేస్తుంటాయి. వేల్పు లా కొలిచిన వలపు.. విషపు గాలులకు బలైన విధి లిఖితంలా అంతరాంతరాలలో చలిస్తూ.. అయినా బ్రతికున్న ఈ బ్రతుకును పండించడానికి మేలు పొద్దులో అరుణ కిరణం కమలాన్ని లేపినట్లు మన నడకకు ఢోకా లేని వరవడి కాలంతో పరుగులు తీస్తూనే ఉంది. వయసు పిలిచింది అన్నట్లు అయిపోయింది అంతా.. అలా అనే వాళ్ళ పక్కన అసలు ఉండొద్దని మనసు పలికుతున్నా..అనవసర గుసగుసలు..ఏల .. లోకం మనను రభస చేయకుండా మనసుకు మూతవేసి ఊహలకు ముసుగులేసి... మనిషులు బాగానే నటిస్తున్నారు. మాయచేసి.. అదే సేఫ్ అని. కానీ...లోకం లో పరిచయం అయిన గుబాళింపులన్నీ గుండెల్లో తాజాగా ఉండడం గమనార్హం. మాసిపోతున్న బ్రతుకు కాన్వాస్ పై నెమ్మదిగా మసకబారుతున్న రంగుల జీవితం యదార్థం.. మచ్చులు మరకలు అదే పనిగా మీరుతున్న వయసులో గ్రహణాల్లా పట్టటం కాల మహిమ. కళ్ళముందే తరలివెళ్ళిపోతున్న జ్ఞాపకాల వైలురాళ్ళు.. నన్నగిల్లుతున్న జవసత్వాలు, వయోభారంతో కృంగి కృశించి నశించి పోతున్న ఆనవాళ్ళు.. శరీరాన్ని ప్రశ్నల సరళిలా వణికిస్తున్నా... వేదాంతం కళ్ళ పొరలను కమ్మేస్తున్నా... వాటికి లొంగని విప్లవం నీలో పుట్టాలి. పుట్టించగలవా? ఔను.. అందరిలా పుట్టినావు. అందరి లానే గిట్టుతావు. అంతరం లేనిది మరణం ఒక్కటే.

అదొక్కటే ఇన్ని ఇక్కటాలకు సమాధానం. దానిలో కూడా లాభం వెదుక్కునే నీ ప్రేమ రహిత, నిజాయితీ రహిత, పుణ్య లోకాల గాలం నిన్ను సృజనకు దూరంగా పాషాణంలా మార్చి వేసింది. పరవశభరితమైన జీవనయానం వసంత కోకిల రీతి గౌళ రాగం, ఆత్మానందపు మానవ హృదయం, స్వర్గనరకాలకు వెరవని సత్ చిత్ ఆనందం లుప్తమైన దారిలో త్యాగివీ కాక, భోగివీ కాక, విరాగివీ కాక, సరాగమూ లేక.. లంపటంలో తలమునకలై సాగే నీ నిరంతర ఆలోచనల ప్రక్రియే నీపట్ల నీవే సంధించుకున్న శరాఘాతం. తక్షణమే వదులు నీ మెట్ట వేదాంత ధోరణిని. సడిలించు నీ పాపపుణ్యాల తుప్పు లెక్కని. మీద వేసుకుని తిరగకు నీ ఇహ అహ బంధ ప్రవాహాలని... అనుసరించు నీటి మీద తామరాకు నీటి బొట్టు తత్త్వం ని..

నింపు నీ కోమలమైన
హృదయమంతా ప్రేమ సుమ
బీజాల్ని..

ఆశ్వాదించు పరవశభరితమైన
సంగీత లయాత్మకతనీ...

దర్శించు హిమగిరుల రసాన్విత
దారులనీ.. స్పర్శించు
విశ్వప్రేమామృత జీవజాలాన్ని ..

అందించు నీలోని మాతృ
హృదయ మమకారాన్ని..

ప్రకృతిలో.. చరాచర జగత్తులో
కనిపించే ప్రతి దృశ్యం
వినిపించే ప్రతి సవ్వడి
అనిపించే ప్రతి వరవడి
అన్నీ..నీలో ఉన్నవే బయట ఉ
న్నాయి..

భగవంతుడు బయట లేడు..
నువ్వే భగవంతుడు..
సత్యం నీవే..శివం
నీవే..సుందరం నీవే...

నిన్ను దాటి లేని
విశ్వాన్ని...నువ్వే దూరం చేసుకుని
అలమటించే అల్పుడిగా కాక..

ఇలా చేయి...

Search your body with your mind ??

Search your mind with your intellect.

Search your intellect with your intuition.

Itహis takes you to the ultimate reality ??

This path is confirmed by only one mahashakti none other than JAGADGURU.. The sage of kanchi sree sree sree Chandrasekharendra Saraswati. Who spells Vedas are Universal Truth & Dharma.

–డాక్టర్ ఎమ్మెస్వీ
సత్యనారాయణ బాబు (కపర్ది).

# అన్న క్యాంటీన్ల తో పేద జీవితాల్లో వెలుగు వచ్చింది

**ఎంపి కేశినేని శివనాథ్**

**విద్యాధరపురం, భవానీపురంలో అన్న క్యాంటీన్లు ప్రారంభం**



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గత ప్రభుత్వ పాలనలో చీకట్లు కమ్మున్న పేద జీవితాల్లోకి అన్న క్యాంటీన్ల ప్రారంభంతో వెలుగులు వచ్చాయని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. పశ్చిమనియోజకవర్గంలో విద్యాధరపురం, భవానీపురంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లు ఎమ్మెల్యే సుజనా చౌదరితో కలిసి శుక్రవారం ఎంపి కేశినేని శివనాథ్ ప్రారంభించారు. అనంతరం పేద ప్రజలకు అల్పా హారాన్ని వడ్డించటం జరిగింది. విద్యాధరపురం అన్నక్యాంటీన్ లో ఎంపి కేశినేని శివనాథ్ శిలఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ రాష్ట్రం అప్పుల ఊబిలో వున్నా పేద ప్రజల ఆకలి తీర్చాలనే సద్దుద్దేశ్యంతో అన్న క్యాంటీన్లను ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పిన సమయం కంటే ముందే ప్రారంభించారన్నారు. పేదల కడుపు నింపే ఈ అన్న క్యాంటీన్ల నిర్వహణకు టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.ఎమ్మెల్యే సుజనా చౌదరి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు అన్న క్యాంటీన్లను పునరుద్ధరించి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారన్నారు. ప్రతి పక్షంలో వున్నప్పుడు సీఎం చంద్రబాబు పిలుపు అందుకుని ఎంపి కేశినేని శివనాథ్ మొబైల్ అన్న క్యాంటీన్ ద్వారా పేద ప్రజల ఆకలి తీర్చటం చాలా గొప్ప విషయమన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నాగుల్ మీరా, బిజెపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎమ్మెస్ బేగ్, మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఫతావుల్లా, తెలుగు మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు షేక్ ఆషా, టిడిపి జిల్లా మీడియా ఇన్ చార్జ్ యేదుపాటి రామయ్య, కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వర్లు, తెలుగుదేశం నాయకులు కొణిజేటి రమేష్, పీతా బుజ్జి, బొప్పన భవకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘంటసాలలో బ్రాహ్మణ నిత్య అన్నదాన సత్రం ప్రారంభం.



**ఘంటసాల : అవనిగడ్డ: ఆగస్టు 16(వార్తాప్రభ ప్రతినిధి )**ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న ఘంటసాలలోని శ్రీబాలపార్వతీ సమేత జలధీశ్వర స్వామి వారిని దర్శించుకునే బ్రాహ్మణ భక్తుల కొరకు బ్రాహ్మణ నిత్య అన్నదాన సత్రం ప్రారంభించినట్లు నిర్వాహకులు ఘంటసాల కృష్ణమోహన్ తెలిపారు. మండల కేంద్రమైన ఘంటసాల గ్రామంలోని శ్రీజలధీశ్వర స్వామి వారి ఆలయం వెనుక శ్రీ సదానంద తీర్థ వరసిద్ధి వినాయక శ్రీ బాలపార్వతీ జలధీశ్వర స్వామి బ్రాహ్మణ నిత్య అన్నదాన సంత్రంను చల్లపల్లికి చెందిన బ్రాహ్మణ సంఘం నాయకులు పత్రిత హనుమంతరావు పూజా కార్యక్రమాలు నిర్వహించి శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా అన్నదాన సత్రం నిర్వాహకులు ఆర్.శ్రీమహాలక్ష్మి, ఘంటసాల కృష్ణమోహన లు మాట్లాడుతూ ప్రముఖ శైవ, బౌద్ధ క్షేత్రమైన ఘంటసాలలో ఏకపీఠం పై బాల పార్వతితో కలసి జలధీశ్వర స్వామి వారు ఆవిర్భవించడంతో ఈ గ్రామం ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్నదని తెలిపారు. ఈ గ్రామంలోని ఆలయాలను దర్శించడానికి వచ్చే బ్రాహ్మణ భక్తులకు ప్రతి రోజూ ఉచితంగా భోజన సదుపాయాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రస్తుతం బ్రాహ్మణ భక్తులకు ఏర్పాటు చేశామని భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేసి జలధీశ్వర స్వామి దర్శనానికి దూరప్రాతం నుంచి వచ్చే భక్తులకు కూడా భోజన సదుపాయం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. కావునా ఘంటసాలలో ఏర్పాటు చేసిన నిత్య అన్నదాన సత్రంను బ్రాహ్మణ భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ డీవీ శేషాచార్యులు, పిసుపాటి నరసింహారావు, రిటైర్డ్ తహసీల్దార్ రాధాకృష్ణ, కొక్కిలిగడ్డ ప్రసాద్, అర్చకులు చావలి కృష్ణ కిషోర్, చలపతి, డాక్టర్ హరీష్, కె.కోదండ రామశర్మ, దక్షిణామూర్తి, ఘంటసాల రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# శానిటేషన్ కార్మికుల వేతనాలువెంటనే చెల్లించాలి

**సిపిఎం ఫ్లోర్ లీడర్ బోయ సత్య బాబు విజ్ఞప్తి**



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నగరపాలక సంస్థ హెల్త్ విభాగంలో పనిచేస్తున్న శానిటేషన్ మరియు మలేరియా కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలి అని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు మరియు సిపిఎం ఫ్లోర్ లీడర్ బోయ సత్య బాబు అధికారులకు విజ్ఞప్తి చేశారు.శుక్రవారం నగరపాలక సంస్థ సర్కిల్ వన్ కార్యాలయం వద్ద మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో శానిటేషన్ కార్మికుల పెండింగ్ వేతనాల చెల్లింపులు అంశంపై నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం నిర్వహించి ,మున్సిపల్ అధికారులకు వినతిపత్రం సమర్పించడం జరిగిందని వారి పేర్కొన్నారు.వేతనాలు చెల్లింపులు ఆలస్యం కావడం ,రవాణా చార్జీలు పెరగటం వలన కార్మికులు తీవ్ర ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు గురవుతున్నారని వారు పేర్కొన్నారు.అలాగే వారికి రావలసిన హెల్త్ అలవెన్స్ చెల్లింపుల్లో కూడా మున్సిపల్ అధికారులు ,రాష్ట్ర ప్రభుత్వము నిర్లక్ష్య వైఖరి అవలంబించడం వలన కార్మికులు తీవ్ర ఆర్థిక సమస్యలకు గురవుతున్నారని వారు పేర్కొన్నారు .పై సమస్యల పరిష్కారం కోసం అధికారులు తక్షణమే స్పందించిన ఎడల నగరంలోని శానిటేషన్ విభాగ కార్మికుల అందరితో సమ్మె పోరాటానికి సమయత్వం కావాల్సిన అవసరం ఏర్పడుతుందని, దీనికి మున్సిపల్ అధికారులు బాధ్యత వహించాల్సి వస్తుందని వారు హెచ్చరించారు.

# ఒత్తిళ్లను ఎదుర్కొని మానసిక ఆరోగ్యంగా ఉండాలి

**ఇబ్రహీంపట్నం పీహెచ్ సీ వైద్యాధికారి డాక్టర్ ఫర్వీన్**




**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 16 (వార్తా ప్రభ ప్రతినిధి):–** ప్రతి ఒక్కరి జీవితంలో ఒత్తిళ్లు సహజమని వాటిని సమర్థవంతంగా ఎదుర్కొని మానసికంగా ఆరోగ్యంగా ఉండాలని ఇబ్రహీంపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సయ్యద్ ఫర్వీన్ అన్నారు. మండల పరిధిలోని కాచవరంలో విలేజ్ హెల్త్ క్లినిక్ సిబ్బందికి సామాజిక, మానసిక ఆరోగ్య కార్యక్రమంపై శుక్రవారం సమావేశం, వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాస్తవ మహిళా మండలి వారు దిలీప్ లవ్ లాఫ్ ఫౌండేషన్ వారు స్వాంతన ప్రాజెక్టు ఇబ్రహీంపట్నం మండలాన్ని ఎంచుకొని ప్రజల మానసిక ఆరోగ్యం కోసం సామాజిక మానసిక ఆరోగ్యం కార్యక్రమాన్ని చేపట్టటం సంతోషకరమన్నారు. జీవితంలో ఎంతో మంది క్షణికావేశాలతో ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మానసిక ఆరోగ్యంగా ఉంటే సమాజం కూడా ఆరోగ్యంగా ఉంటుందని వివరించారు. సాంత్వన ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ రామారావు, కోస్టల్ సైకియాట్రీ హాస్పిటల్ సైకియాట్రిస్ట్ డాక్టర్ బోడేపూడి శరత్ మాట్లాడారు. వైద్య శిబిరంలో పలువురికి పరీక్షలు చేసి కౌన్సిలింగ్ ఇచ్చారు. కార్యక్రమంలో దాములూరు, కొటికలపూడి, కాచవరం విలేజ్ హెల్త్ క్లినిక్ సిబ్బంది, అంగన్ వాడీ టీచర్లు, వాసవ్య మహిళా మండలి సిబ్బంది పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గౌతు లచ్చన్న

**రాష్ట్ర గౌడ సంఘ నాయకులు పోసిన చెంచు రామారావు**



**కైకలూరు ఆగస్టు 16 (వార్తా ప్రభ)** బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలూ శ్రమించి స్వాతంత్రోద్యమ భావాలతో జీవితం గడిపిన మహోన్నత వ్యక్తి గౌతులచ్చన్న అని రాష్ట్ర గౌడ సంఘ నాయకులు పోసిన చెంచు రామారావు, కైకలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరమల్లు నరసింహారావులు కొనియాడారు. శుక్రవారం కైకలూరు పట్టణం తాలూకా సెంటర్లోని సర్దార్ గౌతులచ్చన్న విగ్రహం వద్ద కైకలూరు నియోజకవర్గ గౌడ సంఘ అధ్యక్షులు పోలగాని నాగరాజు ఆధ్వర్యంలో 115వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముందుగా గౌతు లచ్చన్న విగ్రహానికి పూలమాలవేసి,నివాళులర్పించి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారతదేశంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ తరువాత సర్దార్ అనే గౌరవం పొందిన ఏకైక వ్యక్తి లచ్చన్న, సాహసానికి, కార్యదక్షతకు మెచ్చి ప్రజలిచ్చిన కితాబే సర్దార్ గౌతు లచ్చన్న అని గుర్తు చేశారు.గౌతు లచ్చన్న జయంతి, వర్ధంతి వేడుకలను ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించాలని కోరారు.కైకలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ గా వీరమల్లు నరసింహారావును నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గౌడ సంఘీయులకు ఏ పార్టీ అధికారంలో ఉన్నా పదవులు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. విభేదాలు పక్కనపెట్టి బీసీలంతా ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు.కైకలూరు తాలూకా సెంటర్లో దేశం కోసం పోరాడిన నేతల విగ్రహాల ఎదుట ఫ్లెక్సీలు పెట్టడం మంచిది కాదన్నారు. అనంతరం వైద్యరత్నం కాళ్లపాలెం డాక్టర్ విగ్రహ ఏర్పాటుపై స్థలం గురించి మారగాని గణపతి అడుగగా స్థలం చూపిస్తే విగ్రహం సంగతి సంఘం చూసుకుంటుందని రామారావు హామీ ఇచ్చారు. వేడుకల్లో పార్టీలకతీతంగా నేతలు పాల్గొన్నారు. కార్యక్రమంలో పోసిన పాపారావు గౌడ్, సాహితీవేత్త చింతపల్లి వెంకట నారాయణ,బొల్లా శ్యామలరాజు గౌడ్,కైకలూరు మండల పార్టీ అధ్యక్షుడు పెనుమత్స త్రినాథ రాజు, మోదుగుమూడి లక్ష్మయ్య, కట్టా నాగరాజు గౌడ్,కట్టా రాఘవులు, పామర్తి రాంబాబు, బత్తిన సత్యనారాయణ, కట్టా కోటేశ్వరరావు,మేకా నరసింహ మూర్తి,దాసరి శ్రీనివాసరావు, మారగాని పెద్దబాబు,కట్టా గోపి,సింహాద్రి కేదారేశ్వరరావు, వేంద్ర నాగరాజు, బొర్రా సత్యనారాయణ,పడమట వాసు,శివ,జక్కుల విజయ్, చిల్లిముంత నాగబాబు, తదితరులు పాల్గొన్నారు.

# కాలికి గాయంతో చికిత్స పొందుతున్న విలేకరికి ప్రెస్ క్లబ్ ఆర్థిక సాయం



**మల్కాజిగిరి ఆగస్టు 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గత రెండు నెలల క్రితం ప్రమాదవశాత్తు కాలుకు గాయం కావడంతో అరుంధతి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సీనియర్ పాత్రికేయులు మండే సురేష్ కు మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ కమిటీ తరపున శుక్రవారం అరుంధతి ఆస్పత్రికి వెళ్లి సురేష్ ను పరామర్శించి 21,500 చెక్కు రూపంలో ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్ బాలరాజు, కార్యదర్శి వై విశాల్ యాదవ్, సునీల్ రెడ్డి, రవికుమార్ యాదవ్, మనోహర్, పవన్, కుమ్మరి రాజు, సబ్బం రాజేందర్, ప్రభాకర్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

- వేడుకలలో పాల్గొన్న బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 16 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని షాపూర్ నగర్, గాజులరామారంలోని శ్రీ చైతన్య సాగర్ భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీ ఆధ్వర్యంలో అధ్యక్షుడు రవిసింగ్ ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఎగరవేశారు. అలాగే పలు కంపెనీలలో మరియు రవిసింగ్ కార్యాలయం వద్ద ఘనంగా జండా పండగ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శ, జగన్, కిరణ్, శ్రీ చైతన్య సాగర్ భవన నిర్మాణ కార్మిక కమిటీ సభ్యులు ఉపాధ్యక్షులు ఏం విటల్, రాజు సాగర్, ప్రధాన కార్యదర్శి కిరణ్ సాగర్, జాయింట్ సెక్రెటరీ సహదేవ్, అఖిల్ షేక్, కోశాధికారి బాపూజీ, తలారి దుర్గయ్య, నాగరాజు, డేవిడ్ రాజు, ఆర్గనైజర్స్, స్వామి, రమేష్ సాగర్, మాణిక్యం, నరసింహ, దాస్, అడ్వైజర్స్ పాండు సాగర్, ఎం శీను, ఎస్ శ్రీను, కే శ్రీను, కమిటీ మెంబర్స్ పరశు రాం ఎం రఫీ రాము లంబాడి రమేష్, రవి, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని స్వతంత్ర జాతీయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు.

# ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

- తొర్రూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ కే జగదీష్



**తొర్రూర్ ఆగస్టు 16 (వార్తా ప్రభ)** ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని తొర్రూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జగదీష్ అన్నారు. శుక్రవారం మండలానికి చెందిన ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది ప్రతి ఒక్క ఆటో డ్రైవరు విధిగా వాహనానికి సంబంధించిన అన్ని డాక్యుమెంట్స్ కలిగి ఉండాలని, ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించాలని ఆటోలో ఓనర్ యొక్క వివరాలు కనిపించేలా వారి పేరుతో బోర్డు ఏర్పరిచాలని, సీఐ సూచించారు. బస్టాండ్ వద్ద విచ్చలవిడిగా ఆటోలను పార్కింగ్ చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్సై ఉపేందర్ పోలీస్ సిబ్బంది ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కనకదుర్గమ్మ ని దర్శించుకున్న రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి మల్లిఖార్జున రావు

**విజయవాడ పశ్చిమ ఆగస్టు 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపైశ్రీ అమ్మవారి ఆలయమునకు రాష్ట్ర హై కోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి. మల్లిఖార్జున రావు కుటుంబసభ్యులతో కలిసి విచ్చేయగా ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం వీరు శ్రీ అమ్మవారి పంచహారతుల సేవలో పాల్గొన్నారు.అనంతరం వీరికి ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం చేయగా, ఆలయ అధికారులు శ్రీ అమ్మవారి ప్రసాదములు, శేషవస్త్రము, చిత్రపటం అందజేశారు.



# బడిఈడు పిల్లలు బడి బయటేనా..!

● సీఎం చంద్రబాబు నాయుడు ఆశయానికి తూట్లు పొడుస్తున్న విద్యాశాఖ అధికారులు ● నాలుగేళ్లుగా చదువుకు నోచుకోని గడ్డమణుగు లోయ గ్రామంలోని పిల్లలు ● గడ్డమణుగు లోయ గాంధీ, మాస్టర్ క్యాంపులలోని పిల్లలు డ్రాపవుట్స్ కాదా....? ● పదుల సంఖ్యలో బడి బయట తిరుగుతున్న విద్యార్థుల మాటేంటి..? ● చదవులు మానేసి క్యాంపులలో మగ్గుతున్న బాల్యం ● కనిపించని ఎన్ ఆర్ ఎస్ టి సెంటర్లు ● డ్రాపవుట్స్ విద్యార్థుల ఊసే ఎత్తని జిల్లా ఉన్నత విద్యాశాఖ,సమగ్ర శిక్ష అధికారులు ● గడ్డమణుగు లోయలో పాఠశాల ఏర్పాటు చేయాలంటున్న తల్లిదండ్రులు ● ఆధార్ కార్డులు లేక ప్రభుత్వ పథకాల కు దూరమవుతున్న 65 పేద కుటుంబా లు






**మైలవరం,ఆగష్టు 16 (వార్తాప్రభ) :** బడిఈడు పిల్లలు బడిబయట లేరని ఏటా సమగ్ర శిక్ష ప్రాజెక్టులో పనిచేస్తున్న సిబ్బంది సంబంధిత శాఖల ఉన్నతాధికా రులకు నివేదికలు పంపించి చేతులు దులుపుకుంటున్నారు.ఎన్టీఆర్ జిల్లాలో జి.కొండూరు, మైలవరం మండలాల పరిధిలో పదుల సంఖ్యలో బడిఈడు పిల్లలు బడిబయట తిరుగుతున్నారు. పేదరికంతో పిల్లలు చదువుకు దూరం కాకూడదని రాష్ట్ర ప్రభుత్వం తల్లి కి వందనం, వంటి అనేక పథకాల పేరుతో ప్రభుత్వం వేలకోట్ల రూపాయలు ఖర్చు చేస్తుంది.పాఠశాలలకు వెళ్లి విద్యా బుద్దులు నేర్చుకోవలసిన చిన్నారులు బడి బయట తిరుగుతూ కనిపిస్తుంటే వారిగురించి మాత్రం ఎవరూ పట్టించు కోవడంలేదు. చదువుకు దూరం కాకూడ దనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర శిక్షా ప్రాజెక్ట్ ద్వారా ఎక్కడైతే కార్మికులు పని చేస్తున్నారో ఆయా ప్రాంతాలలో ఎస్ఆర్ఎస్ టి సెంటర్ల ను ఏర్పాటు చేయడమో లేక ప్రత్యేకంగా పాఠశాల ను ప్రారంభించి ఆయా సెంటర్లలో కార్మికుల భాషా ప్రాతిపదికన వాలంటీర్ల ను పెట్టి విద్యార్థులకు విద్యను అందించే వారు.కానీ ఇప్పుడు ఆ పరిస్థితి కనిపించడం లేదు.సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఏపిసి, ఏ ఎల్ ఎస్ లు బడి బయట పిల్లల గురించి పట్టించుకోవడ మే మానేశారు.అదీకాక ఆఫీస్ కే పరిమితమవుతున్నారన్న ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి.మరోవైపు గడ్డమణుగు లోయ గ్రామంలోని మాస్టర్, గాంధీ క్యాంపు లలో 30ఏళ్లకు పైగా జీవనం సాగిస్తున్న సుమారు 70 మంది పేద కుటుంబాల వారు ఆధార్ లేక ప్రభుత్వ పథకాలకు నోచుకోవడం లేదు. జి.కొండూరు:ఎన్టీఆర్ జిల్లా జి.కొండూ రు మండలం గడ్డమణుగు గ్రామ శివారు లోయ గ్రామాలలో ఏళ్ల తరబడి నివాసం ఉంటున్న పేద పిల్లల చదువులు గాలిలో కలిసిపోతున్నాయి.తమ పిల్లలు చదువుకు దూరం కాకుండా చొరవ తీసుకోవాలని అక్కడి నిరుపేద తల్లిదండ్రులు ప్రభుత్వానికి మొరపెట్టుకుంటున్నారు.గడ్డమణుగు లోయ గ్రామంలోని మాస్టర్, గాంధీ క్యాంపులలో సుమారు 35 మంది పిల్లలు ఉండగా వీరిలో కొంతమంది బడి బయట తిరుగుతున్నారు.నాలుగేళ్ళ క్రితం ఇక్కడ రేకుల షెడ్డు లో ఎన్ ఆర్ ఎస్ టి సెంటర్ నడిచేది.ఆ షెడ్డు పూర్తిగా కూలిపోవడంతో అప్పటి నుంచి (నాలుగేళ్లుగా) విద్యార్థులు చదువుకు దూరమయ్యారు.ఉన్నత విద్యాశాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో చివరికి కొంతమంది తల్లిదండ్రులు తమ పిల్లలను అద్దె ఆటో లో వారు నివాసం ఉండే లోయ ప్రాంతం నుంచి 4 కిలోమీటర్ల దూరం ఉన్న గడ్డమణుగు ఎంపీపీ పాఠశాలకు, 7కిలోమీటర్లు దూరంలో ఉన్న పినపాక ఎంపియుపి పాఠశాలకు పంపిస్తున్నారు.కొంతమంది తల్లిదండ్రులు ఆటోకు అద్దె చెల్లించే ఆర్థిక స్తోమత లేక తమ పిల్లలను ఇంటి దగ్గరే ఉంచుతున్నారు.పాఠశాలలకు వెళ్లే రహదారులు ప్రమాదకరంగా ఉండడం,పిల్లలకు భద్రత లేకపోవడంతో కొంతమంది తల్లిదండ్రులు తమ పిల్లల ను అంతదూరం పంపించ డానికి ఆసక్తి చూపడంలేదు.దీంతో చాలా మంది పిల్లలు చదువుసంధ్య లేకుండా పొలాలు,గట్లు, చెట్లుచేమలు వెంట తిరుగుతూ కాలం గడుపుతున్నా రు.కనీసం పిల్లలకు ప్రయాణ సౌకర్యం కల్పించి విద్యను అందించాలన్న ఆలోచన విద్యాశాఖ అధికారులకు గానీ, సమగ్ర శిక్ష అధికారులకు కాని లేకపోవడం పట్ల సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి.నాలుగేళ్లుగా బడి బయట పిల్లలను పట్టించుకోక పోవడ మేంటని ? విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులకు ఆధార్ కార్డులు లేవని, బ్యాంక్ అకౌంట్ లేదని సమగ్ర శిక్ష అధికారులు చాకులు చూపుతూ రవాణా చార్జీలు కూడా చెల్లించడం లేదు.బిడ్డను బడికి పంపించాలంటే నెలకు రూ.1500లు ఆటో కు చెల్లించాల్సి వస్తుందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గతంలో మాదిరిగా ప్రభుత్వం ఎన్ ఆర్ ఎస్ టి సెంటర్ ఏర్పాటు చేసి తమ పిల్లలకు చదువు కోవడానికి అవకాశం కల్పించా లని లేదా 35 మంది పిల్లలు ఉన్న ఈ క్యాంపుల వద్ద ప్రభుత్వ పాఠశాలను ఏర్పాటు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## పొందుగల గ్రామంలో ముమ్మరంగా పారిశుధ్య పనులు




**మైలవరం,ఆగష్టు 16 (వార్తాప్రభ) :** మండలంలోని పొందుగల గ్రామంలో పారిశుధ్య పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. గ్రామ సర్పంచ్ గుగులోతు కోటమ్మ ఆధ్వర్యం లో, కార్యదర్శి పర్యవేక్షణలో పారిశుధ్య పనులు జరుగుతున్నాయి.పంచాయితీ పారిశుధ్య కార్మికులచే డ్రైనేజీలలో పూడిక తొలగించడం, బ్లీచింగ్ వెదజల్లిం చడం వంటి పనులు చేపట్టారు. గ్రామస్తులకు వ్యక్తిగత శుభ్రతతోపాటు పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. పారిశుధ్య పనులు చేపట్టడంపై గ్రామస్తుల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## పెడనలో సర్దార్ గౌతు లచ్చన్న జయంతి



**పెడన,ఆగష్టు 16 (వార్తాప్రభ) :** నియోజవర్గంలోని పెడన పట్టణం లో స్వాతంత్ర్య పోరాట యోధులు డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న జయంతి సందర్భంగా సర్దార్ గౌతు లచ్చన్న ఆశయ సాధన కమిటీ సభ్యులు బెజవాడ నాగరాజు అఖిలపక్ష కమిటీ కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ సర్దార్ గౌతలచ్చన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలసౌరి. పెడన నియోజకవర్గం శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు జనసేన నాయకులు బండి రామకృష్ణ పంచకర్ల సురేష్ శేలపతి వీర ప్రసాద్ జడ్పిటిసి సభ్యులు అర్జ నగేష్ సిపిఐ నాయకులు కట్ట హేమ సుందర మూర్తి సిపిఎం నాయకులు పంచల నరసింహ రావు బిజెపి నాయకులు గుప్తా వైసిపి నాయకులు రమేష్ టిడిపి నాయకులు యక్కల శ్యామలయ్య, నియోజవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బొర్ర కాశీ జనసేన నాయకులు వరదు రామకృష్ణ షేక్ మతిన్ వాహబ్ ఖాన్ హమీదుల్లా జంపాన శ్రీను మరీదు వీరబాబు బొలెం శివనాగమల్లేశ్వర రావు మురల ప్రసాద్ మోదుగముడి వీరబాబు పరస సుధీర్ కృష్ణకుమార్ అనిల్ లచ్చన్న అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా బి.పి.మండల్ వారోత్సవాల వేడుకలు



**హైదరాబాద్, ఆగష్టు 16 (వార్తాప్రభ) :** మండల్ కమీషన్ చైర్మన్ బి.పి.మండల్ వారోత్సవాల వేడుకల్లో భాగంగా పదవ రోజు హెచ్.బి.కాలనీ లో బి.సి.సంక్షేమ సంఘం నాయకులు దొంతిబోయిన శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జై బి.సి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ మండల్ కమీషన్ రిపోర్ట్ ప్రకారం 40 పాయింట్లు అమలు పరచాలని, అందుకోసం జీ.వో.లను వెంటనే విడుదల చేయాలని కేంద్రం , తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వాలను కోరడం జరిగింది . అలాగే బీసీ లకు లోకల్ బాడి ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు. . రాబోయే లోకల్ బాడి ఎన్నికలలో బి.సిలు కార్పొరేటర్, మేయర్, సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పిటిసి లుగా పోటీ చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీ సీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ , నక్క శ్రీనివాస్ యాదవ్, అడ్వకేట్ రమేష్ యాదవ్ , సర్వేష్ యాదవ్, నర్సింగ్ ముదిరాజ్, సంతోష్ యాదవ్ బీసీ సంఘాల నాయకులు ,అభిమానులు కార్యకర్తలు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## విశ్వభారతి హైస్కూల్ కు జిల్లాస్థాయి బహుమతులు



**పెడన,ఆగష్టు 16 (వార్తాప్రభ) :** పట్టణంలోని విశ్వభారతి హైస్కూల్ కు జిల్లాస్థాయి బహుమతులు లభించాయి.పెడన మచిలీపట్నం నందు నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో స్థానిక విశ్వభార తి హై స్కూల్ కు బహుమతుల లభించాయి. ఈ విషయాన్ని హై స్కూల్ ప్రిన్సిపాల్ అనుముకొండ గౌరీ ప్రసాద్ తెలిపారు. పట్టణానికి చెందిన వుమ్మిటి నాగ లలిత 10 వ తరగతి డిబేటింగ్ ద్వితీయ లంకె జగేశ్ వర్మ 8 వ తరగతి ఎలక్యూషన్ తృతీయ బహుమతులు సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ పోలీసు పరేడ్ గ్రౌండ్ లో ఈ బహుమతులు అందచేశారు.

## ఘనంగా బి.ఎస్.ఎస్ జాతీయ మహాసభ



**ఎమ్మిగనూరు,ఆగష్టు 16 (వార్తాప్రభ) :** 8వ బి.ఎస్.ఎస్ జాతీయ మహాసభ చాలా ఘనంగా జరిగింది. బి.సి, ఎస్.సి, ఎస్.టి, మైనారిటీల ఐక్యత మరియు అభివృద్ధిపై పలు రాజకీయ, ఆర్థిక, సామజిక విషయాలపై పలువురు ప్రజా సంఘాల నాయకులు స్వాతంత్యానంతరం జరిగిన అన్యాయాన్ని ఎండగట్టారు. బి.సి ల వెనుకబాటుతనం మరియు పారిశ్రామిక రంగంలో బి.సి ల పాత్రపై తీర్మానాన్ని ఆమోదించారు. మైనారిటీల అక్షరాస్యతపై ప్రత్యేక తీర్మాన్ని ఆమోదించారు. పారిశ్రామీకరణపై ఎస్.సి , ఎస్.టి ల వర్గాల మొగ్గుపై ప్రత్యేక తీర్మాన్ని ఆమోదించారు. దశాబ్ద కాలంగా ప్రజా ఉద్యమాలలో ఉన్న రామతీర్థం అమరేష్ ను ఆంధ్ర ప్రదేశ్ బి.ఎస్.ఎస్ అధ్యక్షుడిగా ఎన్నుకోవటం జరిగింది. జాతీయ పారిశ్రామీక విభాగ కన్వీనరుగా అడ్వకేట్ సునీల్ కుమార్ ని, విద్యా పాలసీ అడ్వైసర్ గా ఎరుకుల కృష్ణను, బీసీ కన్వీనర్ గా ఎంగల ఈరన్నను, బోయ దేవేంద్రని కార్యకర్తల సంక్షేమ నిధి కార్యదర్శిగా ఎన్నుకోవటం జరిగింది. వీరందిరిచేత బి.ఎస్.ఎస్ చీఫ్ మరియు హై కోర్టు అడ్వకేట్ కాకర్ల చంద్ర శేఖర్ ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో హనీఫ్ , హకీమ్ , ఇస్మాయిల్ , ఖదీర్ ,వసుందర , లక్ష్మమ్మ ,బతుకన్న ,లక్ష్మీనారాయణ, మాల నరసప్ప మరియు తదిదర విద్యార్థి, ఉద్యోగ, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## సాగునీటి సక్రమ సరఫరాకు రైతులు సహకరించాలి..

● ఘంటసాల, చల్లపల్లి మండలాల్లో పర్యటించిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్



**చల్లపల్లి: అవనిగడ్డ,ఆగష్టు 16 (వార్తాప్రభ) :** ఎగువ రైతులు దిగువ రైతుల గురించి ఆలోచించి సాగునీటి సరఫరా సక్రమంగా జరిగేందుకు సహకరించాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సూచించారు. శుక్రవారం ఘంటసాల, చల్లపల్లి మండలాల పరిధిలో దాలిపర్రు, మాజేరు గ్రామాల వద్ద పంట కాలువలను ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గ్రామాల్లో నెలకొన్న సాగునీటి ఎద్దడి నివారణకు, రైతులకు ఉపశమనం కలిగించేందుకు, భవిష్యత్తులో శాశ్వతమైన చర్యలు చేపట్టేందుకు అనువుగా ఇరిగేషన్ అధికారులతో కలిసి పంట కాలువలు పరిశీలించినట్లు తెలిపారు. వర్షాలు తగ్గడం, ఎగువన నాట్లు వేస్తున్న నేపథ్యంలో దిగువ రైతులకు సమస్య ఏర్పడిందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఇరిగేషన్, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులతో బృందాలు ఏర్పాటు చేసి రాత్రి వేళ దిగువ రైతులకు సాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టబోతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఎగువ రైతులను ఒప్పించి దిగువ గ్రామాలకు సాగునీరు సరఫరా అయ్యేలా ఈ కమిటీల ద్వారా కృషి చేస్తామన్నారు. తద్వారా దిగువ రైతులు కూడా సకాలంలో వరి నాట్లు వేసుకునేలా కృషి చేస్తామని బుద్ధప్రసాద్ తెలిపారు. దీంతోపాటు గుండేరు వాగుపై మరిన్ని లిఫ్ట్ ఇరిగేషన్లు ఏర్పాటుకు రైతుల సూచన మేరకు ప్రతిపాదనలు పంపిస్తామన్నారు. భవిష్యత్తులో ఈ ప్రాంత సాగునీటి సమస్యలు పునరావృతం కాకుండా తగిన చర్యలు చేపడతామన్నారు. గత ప్రభుత్వంలో కాగితాలపైనే పనులు జరిగాయని, కానీ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిధులు కేటాయించి డ్రైనేజీలు, పంట కాలువల పనులు విస్తృతస్థాయిలో చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. గ్రామాల్లో ఉన్న నాయకులు, ప్రజా ప్రతినిధులు, రైతు పెద్దలు ఈ పనులు సక్రమంగా జరిగేలా తగిన పర్యవేక్షణ వహించాలని సూచించారు. గత ప్రభుత్వంలో అతివృష్టి కారణంగా నష్టాలు చవిచూసిన ఈ గ్రామాల్లో మరోసారి పంట నష్టం కలగకుండా డ్రైనేజీలు బాగు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంకల్ప వేదిక కోర్ కమిటీ సమావేశం



**గిద్దలూరు,ఆగష్టు 16 (వార్తాప్రభ) :** గిద్దలూరు పట్టణంలోని ప్రజా సంకల్ప వేదిక ప్రాంతీయ కార్యాలయం లో ఈ రోజు కోర్ కమిటీ సభ్యులు సమావేశం అయ్యారు.ముఖ్యంగా నూతన ప్రభుత్వం తో కలిసి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని తీర్మానించారు.అన్ని కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ సమావేశం లో ప్రజా సంకల్ప వేదిక అధ్యక్షులు మదిరె రంగ సాయి రెడ్డి, జిల్లా గౌరవాధ్యక్షులు బాలయ్య యాదవ్, జిల్లా అధ్యక్షులు ఓ వెంకటయ్య, జిల్లా మహిళా అధ్యక్షురాలు నాగమణి, హైమావతి పాల్గొన్నారు.

## పెళ్లికి సందడిలో టిడిపి నాయకులు



**నందవరం,ఆగష్టు 16 (వార్తాప్రభ) :** ఎమ్మిగనూరు నందవరం మండలం గురుజాల గ్రామములో నది ఒడ్డున ఉన్న రామలింగేశ్వర స్వామి దేవాలయము నందు టిడిపి నాయకుడు బుగిడే నాగరాజు చెల్లెలు కుమార్తె వివాహము జరిగినది. ఈ వివాహమునకు హాజరైన వారిలో టీడీపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్, కౌన్సిలర్ V.G.A దయాసాగర్, టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి చేనేత మల్లి, మాజీ కౌన్సిలర్,టీడీపీ 30వ వార్డు ఇంచార్జ్ యం. మధు బాబు, 31 వ వార్డు ఇంచార్జ్ దేవేంద్ర, చంద్ర వార్త చీఫ్ బ్యూరో చంద్రశేఖర్, శివ లు హాజరై నూతన వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు

## శ్రీ చౌడేశ్వరి ఆలయంలో.... 19న శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రతిష్ట, 17 నుంచి మూడు రోజులపాటు కల్యాణ వైభవ పూజలు



**గుంటూరు, ఆగష్టు 16 (వార్తాప్రభ) :** గుంటూరు నల్లపాడు రోడ్డు సాయి నగర్ లోని శ్రీ మహాగణపతి శ్రీ కుమారస్వామి సహిత శ్రీ చౌడేశ్వర చంద్రశేఖర సమన్విత శ్రీ చక్రాలయంలో ఈనెల 19వ తేదీన శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ప్రతిష్ట కృతువు మరియు కళ్యాణ మహోత్సవం వైభవపేతంగా జరగనున్నది. ఈ సందర్భంగా 17వ తేదీ నుంచి మూడు రోజులపాటు కల్యాణ వైభవ పూజలు జరగనున్నాయని ఆలయ సర్వాధికార ప్రతినిధి శ్రీశ్రీశ్రీ విశ్వంభరానందగిరి స్వామి తెలిపారు. శ్రీ వశిష్ట హర రామ జన యజ్ఞ ఆశ్రమ పీఠాధిపతుడు శ్రీశ్రీశ్రీ ప్రణవానందగిరి స్వామి ఆశీస్సులతో ఆలయ శాశ్వత ధర్మకర్త కొమ్మన నరసింహారావు పర్యవేక్షణలో ఈ కార్యక్రమాలు జరుగుతాయని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర రావు, స్థానిక శాసనసభ్యులు శ్రీమతి గల్లా మాధవి, వివిధ రంగాల ప్రముఖులు హాజరవుతారని తెలిపారు.

**ఆలయ విశిష్టత..** శ్రీ విశ్వంభరానంద గిరి స్వామి పూర్వాశ్రమంలో ఒలుకుల శివశంకరరావు తిమ్మసముద్రం శ్రీ గోరంట్ల వెంకన్న సంస్కృత కళాశాలలో అధ్యాపకునిగా... ప్రిన్సిపల్ గా పని చేస్తూ అష్టావధాని.... శతావని.... సహస్రనావధానిగా రాణించారని తాను 1977 81 మధ్య కాలంలో ఆయన వద్ద శిష్యునిగా ఉన్నానని సీనియర్ జర్నలిస్టు నిమ్మరాజు చలపతిరావు తెలిపారు. ప్రస్తుతం వీరి హయంలో శ్రీ చౌడేశ్వరి ఆలయం ఎంతగానో దినదినాభివృద్ధి చెందుతున్నదని నిమ్మరాజు అన్నారు. భారతదేశంలో తొలిసారిగా 23 కోట్ల శ్రీవిద్య బీజాక్షరములను చిత్తం చేయబడిన 27 అడుగుల ఎత్తులో నిర్మితమైన స్తూపం పై రెండు అడుగుల శ్రీ చక్రం ప్రతిష్ఠించబడిన చరిత్ర ఈ శ్రీ చక్రాలయం కు ఉందని నిమ్మరాజు తెలిపారు.

## మానవత్వం చాటుకున్న మంత్రి కొల్లు రవీంద్ర

● అత్యంత బిజీ షెడ్యూల్లోనూ గుంటూరు వరకు వెళ్లి పరామర్శ

● క్యాన్సర్ చికిత్స పొందుతున్న వ్యక్తిగత గన్ మెన్ తండ్రి వైద్యానికి భరోసా



**గుంటూరు,ఆగష్టు 16 (వార్తాప్రభ) :** బిజీ షెడ్యూల్ మధ్య కూడా తన మానవతా దృక్పథాన్ని చాటుకుని మనసున్న మనిషి అనిపించుకున్నారు రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లురవీంద్ర. తన వ్యక్తిగత గన్ మెన్ వినోద్ తండ్రి క్యాన్సర్‌తో బాధపడుతూ గుంటూరు ఒమేగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న మంత్రి కొల్లు రవీంద్ర ఆస్పత్రికి వెళ్లి మరీ పరామర్శించారు. ఏ విధమైన సహకారం కావాలన్నా అందిస్తానని భరోసా ఇచ్చారు. ఉదయం అన్న క్యాంటీన్ ప్రారంభంలో పాల్గొన్నారు. పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా అందరికీ దగ్గరుండి వడ్డించి, వారి ఆకలి తీర్చారు. పలువురు పిల్లలకు ముద్ద కలిపి తినిపించారు. అనంతరం సర్దార్ గౌతు లచ్చన్న జయంతి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ లో పాల్గొన్నారు. అయినప్పటికీ తన సిబ్బంది విషయంలో తాను చూపించే ప్రేమాభిమానాలకు కొలమానంగా ఈ ఘటన నిలిచింది. సాక్ష్యాత్తు రాష్ట్రానికి మంత్రిగా ఉన్న వ్యక్తి ఒక సామాన్య భద్రతా సిబ్బంది దగ్గరకు వచ్చి భరోసా ఇవ్వడం ఆశ్చర్యాన్ని కలిగించింది. సదరు భద్రతా సిబ్బంది కూడా మంత్రి వచ్చి పరామర్శించడం, భరోసా కల్పించడం చూసి ఆశ్చర్యంతో మాట రాకుండా పోయిందని వాపోయారు.



తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు మరియు రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో గెలిచిన శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావును మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేస్తున్న సీనియర్ జర్నలిస్ట్ అడ్వకేట్, టిడిపి నాయకులు కె. ఎన్. రాజా

–విజయవాడ,ఆగష్టు 16 (వార్తాప్రభ) :

# ఘనంగా 78 వ స్వతంత్ర వేడుకలు



**ముమ్మిడివరం,ఆగష్టు 16 (వార్తాప్రభ) :** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం రాణేలంక బడవలో 78వ స్వతంత్ర దినోత్సవం వేడుకలు ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు.. ఒకటో తరగతి చదువుతున్న విద్యార్థిని భీమవరపు దివ్యన్ని స్వతంత్ర సమరయోధుల చరిత్రను కళ్ళకు కట్టినట్టుగా చెప్పిన మాటలు అందర్నీ అలరించాయి.ప్రధాన ఉపాధ్యాయురాలు కె.రామలక్ష్మి మాట్లాడుతూ ఈరోజు మా పాఠశాలలో పాలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.పిల్లలు స్వాతంత్ర సమరయోధులు వేశాధారణ తో అందర్నీ అలరించటం సంతోషం గా ఉంది మా విద్యార్థులు బాగా చదువుకుని తల్లి తండ్రులు కు అండగా ఉండి దేశానికే మంచి పేరు తెచ్చి పెట్టాలి అని మనసారా కోరుకుంటున్నాను ఆమె అన్నారు. మన దేశం అభివృద్ధి చెందిన దేశంగానే మనం అందరం చూడాలి అని పిల్లలను ఉద్యేశించి మాట్లాడారు....ఈ కార్యక్రమం లో విద్యార్థుల తల్లి తండ్రులు ఉపాధ్యాయులు గ్రామ పాఠశాల కమిటీ అధ్యక్షులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ వరలక్ష్మి వ్రతం నిర్వహించిన సుహాసినిలు



**విస్సన్నపేట,ఆగష్టు 16 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని నరసాపురం గ్రామంలో అష్టలక్ష్మిలు కొలువై ఉన్న శ్రీ సూర్య లక్ష్మీనారాయణ దేవాలయంలో సుహాసినిలసే శ్రీ వరలక్ష్మి వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. వేద పండితులు నిర్ణయించిన బ్రహ్మ ముహూర్తంలో ప్రారంభించిన ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి మాట్లాడుతూ స్వస్తిశ్రీ శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయన వర్ష ఋతువు శుక్లపక్షం ఏకాదశి సందర్భంగా శ్రీ వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించుకుంటున్నామని ఆయన చెప్పారు. అష్టలక్ష్ములలో శ్రీ వరలక్ష్మీదేవికి ఒక ప్రత్యేకత ఉన్నదని మిగిలిన లక్ష్మీ పూజల కంటే శ్రీ వరలక్ష్మి మాత పూజ శ్రేష్టమని శ్రీహరికి ఇష్టమైన పైగా విష్ణువు జన్మనక్షత్రమైన శ్రావణం పేరిట వచ్చే శ్రావణమాసంలో ఈ వ్రతాన్ని నిర్వహించడం విధాత ఆదేశాలతో ఆనవాయితీగా వస్తుందని ఈ వ్రతం వలన విశేష ఫలితాలు లభిస్తాయని సర్వమంగళ సంప్రాప్తి కోసం సకల అభీష్టముల కొరకు నిత్య సుమంగళి గా తాము వర్ధిల్లాలని మహిళలు అమ్మవారి ఆశీర్వాదం తీసుకోవడం జరుగుతుందని వరలక్ష్మి దేవి పూజ జగదానందకరమైనదని భక్తులందరి ప్రగాఢ విశ్వాసం అని అన్నారు.అమ్మవారి 11 శక్తివంతమైన మంత్రాలు మనం పఠించడం వలన అమ్మ వరలక్ష్మి దేవి అనుగ్రహం శ్రేయస్సు ఆనందం ఆర్థిక విజయం సంపద వైవాహిక సామ్రస్యం వేగవంతమైన ఆర్థిక అభివృద్ధి అంతర్గత శక్తి సకల శుభాలు ఆధ్యాత్మిక వృద్ధి జ్ఞానోదయం సర్వం సిద్ధిస్తాయని పురాణాలు వేదవేదాంగాలు చెబుతున్నాయన్నారు. ఆలయ ధర్మకర్త గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు సహాయ సహకారాలతో నిర్వహించే ఈ కార్యక్రమంలో ఆయన ధర్మపత్ని తెల్లటి దారాన్ని 9 పోగులు తీసుకొని వాటికి పసుపు పూసి సుగంధ పరిమళాలు వెదజల్లే పువ్వులతో మాలముడులు వేసి వాటికి పసుపు కుంకుమ బొట్లు పెట్టి కంకణాలు తయారుచేసి శ్రీ మహా వరలక్ష్మి తల్లి పీఠం వద్ద అక్షంతలు వేసి ఆడపడుచులు వ్రత కార్యక్రమంలో భాగంగా పూజించుకునేందుకు అందించడం జరిగింది. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన వ్రతం అనంతరం తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

# ఈ కొండముచ్చులు మా తాలూకా కాదు!



**విస్సన్నపేట,ఆగష్టు 16 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో నిన్న మొన్నటి వరకు కోతులు పందులు కుక్కలు వీరవిహారం చేస్తుంటే కొత్తగా కొండముచ్చులు ప్రజానీకాన్ని భయభ్రాంతులు చేస్తున్నాయి. కొందరు అవి పెంపుడు కొండముచ్చులని అంటుంటే మరికొందరు మా తాలూకా కాదు ఆ కొండముచ్చులు అని వెళుతూ ఉండటంతో మేజర్ పంచాయతీ పరిధిలో అసలీ కొండముచ్చులు ఎవరివి అనే చర్చ జరుగుతోంది. వీటి కారణంగా ఇవి సంచరించే ప్రాంతంలో ఓనరాలు మాత్రం దరిదాపులలోకి రాకపోవడం కొసమెరుపుగా చెప్పుకోవచ్చు. విస్సన్నపేటలో అధికారులు ఎన్ని చర్యలు తీసుకున్న పందులు కుక్కలు పట్టి వేస్తున్నాం దూర ప్రాంతాలకు తరలిస్తున్నాం అని భారీ ప్రచారం చేసుకుంటున్నా మరునాడు అవే పందులు కుక్కలు గ్రామాలలోనే దర్శనం ఇవ్వటంతో పట్టుకున్న వాటికి గుర్తింపు ట్యాగులు వేయిస్తే అసలు చిదంబర రహస్యం బయటపడుతుందని కొందరు అనుకుంటున్నారు.

# సాగునీరు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం..!



**కోడూరు,ఆగష్టు 16 (వార్తాప్రభ) :** రైతులకు సమర్థవంతంగా సాగునీరు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కోడూరు మండల మాజీ జడ్పిటిసి సభ్యులు. బండే శ్రీనివాసరావు అన్నారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ ఆదేశాల మేరకు ఇరిగేషన్ శాఖ వారు చేస్తున్న కోడూరు 13వ నెంబర్ పంట కాలువ పూడికతీత పనులను స్థానిక పార్టీ నేతలతో కలిపి శుక్రవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ముద్దినేని చంద్రరావు, పిల్లి మల్లికార్జున రావు ,ఉల్లి శేషగిరి రావు, బచ్చు వెంకటేష్, బొడ్డు వెంకన్న, బెల్లంకొండ కూర్మ కోటేశ్వరరావు, దావు చిన్నబాబు పాల్గొన్నారు.

# ఘనంగా టిడిపి సీనియర్ నాయకుడు గౌస్ బాషా పుట్టినరోజు వేడుకలు



**చంద్రగిరి,ఆగష్టు 16 (వార్తాప్రభ) :** చంద్రగిరి మండలం మాజీ ఎంపీటీసీ, జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, సీనియర్ నాయకుడు గౌస్ బాషా పుట్టినరోజు వేడుకలు ఓ ప్రైవేటు కల్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. గురువారం స్థానిక ప్రవేటు కళ్యాణ మండపంలో గౌస్ బాషా పుట్టినరోజు వేడుకలలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పాల్గొన్నారు. అభిమానుల మధ్య నిర్వహించిన గౌస్ బాషా జన్మదిన వేడుకలలో పులివర్తి నాని కేక్ కట్ చేసి ఆయనకు తినిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంకితభావంతో పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా పనిచేసే వ్యక్తి అన్నారు. పార్టీ ఏ కార్యక్రమం అప్పగించిన చిత్తశుద్ధితో పనిచేయటం గౌస్ బాషా నైజం అని తెలిపారు. ఇలాంటి నిబద్ధత కలిగిన వ్యక్తి మన పార్టీలో ఉండటం ఎంతో సంతోషకర విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పార్టీ నాయకులు, మండల పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు, యువత, పలువురు పాల్గొన్నారు.



గుడివాడ నియోజకవర్గం, మల్లయిపాలెం గ్రామం, గ్రామ సచివాలయం పారిశుద్ధ కార్మికులకు శానిటైజర్ కిట్లు పంపకంలో భాగంగా.. శుక్రవారం గ్లౌజులు, రైన్ కోట్లు ఇవ్వడం జరిగింది. వెనిగండ్ల రాము గారి ఆశయాలకు "ఐ లవ్ గుడివాడ" స్ఫూర్తితో దుడు నాగ రవి ఆయన సొంత ఖర్చులతో ఈ కిట్లు పంపిణీ చేశారు. మాజీ ఎంపీపీ గుత్త శివరామకృష్ణ (చంటి), గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సమ్మెట బ్రహ్మాజీ, ఉంగరాల మురళీ, వడ్లని పిచ్చయ్య, జోగి సాంబశివరావు, చింత సూరి, సర్దార్ బిగ్ గ్రామ కమిటీ మెంబర్లు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసినారు.

–గుడివాడ,ఆగష్టు 16 (వార్తాప్రభ) :

# గుడివాడ లో ఘనంగా గౌతు లచ్చన్న 116వ జయంతి



**గుడివాడ,ఆగష్టు 16 (వార్తాప్రభ) :** ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, మాజీ మంత్రి వర్యులు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సమాజసేవకై తన జీవితాన్ని త్యాగం చేసిన మహానుభావుడు నీతి నిజాయితీకి మారు పేరు స్వర్గీయ సర్దార్ గౌతు లచ్చన్న జయంతి సందర్భంగా స్థానిక పాత సంతబజార్ వద్ద గల గౌతు లచ్చన్న విగ్రహం వద్ద. ఆయన 115వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత లచ్చన్న విగ్రహానికి కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ బందరు పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణ రావు సోదరులు, రాష్ట్ర బి.సీ. నాయకులు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కొనకళ్ళ బుల్లయ్య పూలమాలలు వేసీ నివాళులర్పించారు. ఈ సందర్భంగా బుల్లయ్య మాట్లాడుతూ ఇచ్ఛాపురం నుండి మద్రాసు వరకు దున్నే వాడికే భూమి ఇవ్వాలనీ కోరుతూ పాదయాత్ర చేసిన మహావ్యక్తి లచ్చన్న అన్నారు. బి.సీ.ల రిజర్వేషన్ బిల్లు కోసం అనేక పోరాటాలు చేసి పదవులు ఆశించకుండ, వారీ అభ్యున్నతి కోసం నిలిచిన వ్యక్తి.. ముఖ్యంగా భావితరాల వారు గుర్తుపెట్టుకోవల్సిన వ్యక్తి.. సర్దార్ గౌతు లచ్చన్న అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ మాజీ ఛైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన గుడివాడ ఇంఛార్జి బూరగడ్డ శ్రీకాంత్. పార్టీ నాయకులు మరీదు రోహిణీ కుమార్, వేమవరం శ్రీను, కంచర్ల సుధాకర్, అంగడాల సతీష్, అయ్యప్ప, కృష్ణ, డా॥. సత్యనారాయణ ఇతర ముఖ్య టీడీపి –జనసేన –బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వాజ్‌పేయి జీవితం.. యువతకు ఆదర్శం

● మాజీ ప్రధాని వర్ధంతి సందర్భంగా గుడివాడ బిజెపీ నేతల నివాళి..



**గుడివాడ,ఆగష్టు 16 (వార్తాప్రభ) :** భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి జీవితం నేటి యువతకు ఆదర్శమని బిజెపి రాష్ట్ర నేత రామినేని వెంకటకృష్ణ అన్నారు. శుక్రవారం స్థానిక బిజేపీ కార్యాలయంలో వాజ్‌పేయి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి కృష్ణాజిల్లా అధ్యక్షుడు గుత్తికొండ శ్రీరాజబాబుతో కలసి రామినేని వెంకటకృష్ణ మాట్లాడుతూ వాజపేయి తన నిబద్ధతతో ప్రపంచ దేశాల ముందు దేశం గర్వించదగ్గ పాలన అందించారనీ, తిరిగి వాజ్‌పేయి ఆదర్శపాలన మోడీ ద్వారానే సాధ్యపడుతుందన్నారు. వాజ్‌పేయి ప్రతిపక్షంలో ఉన్న సమయంలో కూడ ఆధికారపక్షం చేసిన పలు మంచిపనులను ఆయన పొగిడేవారన్నారు. నేటి రాజకీయ నాయకులలో ఆ విధమైన స్ఫూర్తి కోరవడటం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా నాయకురాలు శలంకాయల లీల కుమారి, జిల్లా ప్రధాన కార్యదర్శి అంగడాల సతీష్, మచిలీపట్నం పార్లమెంటరీ కన్వీనర్ సూరే లక్ష్మినారాయణ (గాంధీ), పట్టణాధ్యక్షుడు యర్రపోతు అర్జున్, సీనియర్ నాయకులు శలంకాయల మురళీకృష్ణ, కొత్త కిరణ్, పరుచూరి మురళీ, స్టాలిన్, ఆర్ శ్రీనివాసరావు, సంగటి త్రినాధ్, చందు, ఆంజనేయులు, వెంకటేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మీడియా మిత్రుని పరామర్శించిన మిత్ర బృందం



**విస్సన్నపేట,ఆగష్టు 16 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో సుదీర్ఘకాలంగా మీడియా రంగంలో విశేష సేవలందిస్తున్న మేకల కిరణ్ బాబుకు వైద్య సేవలు పొంది తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో ప్రింట్ ఎలక్ట్రానిక్ సోషల్ మీడియా మిత్రులు పరామర్శించడం జరిగింది. ఎన్డీఏ ప్రభుత్వం ఆరోగ్య బీమా 10 లక్షలు ఇచ్చేందుకు ముందుకు రావడం సంతోషకరమై అయినా వైద్య సేవలు కూడా మీడియా కుటుంబాలకు ఉచితంగా అందించే విధంగా ఆదేశాలు జారీ చేయాలని విస్సన్నపేట మండల మీడియా సంఘం అధ్యక్షులు పి శాంత భూషణం విజ్ఞప్తి చేశారు. పోటీ తత్వం కలిగిన కిరణ్ న్యూస్ ముందుగా ఇచ్చేందుకు పోటీపడే సమయంలో ఆరోగ్యాన్ని కూడా ఒక కంటితో చూసుకోవాలని జంగం కిరణ్ చెప్పడం జరిగింది. జన్మనిచ్చిన తల్లితండ్రులు గత జన్మలో చేసిన పుణ్య ఫలం తాలూక ప్రస్తుతం మనం అనుభవిస్తున్నామని సర్వేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో మేడా కమలాకర్ సుబ్బారావు రావణబ్రహ్మ బాబ్జి తదిత మీడియా మిత్రులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

# అన్నా క్యాంటీన్ నిర్వహణకు మేము సైతం అంటూ రావూరి తాతాజీ వితరణ



**కృత్తివెన్ను,ఆగష్టు 16 (వార్తాప్రభ) :** ఈరోజు పెడన టౌన్ నందు అన్న క్యాంటీన్ పునః ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్, మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలసౌరి చేపట్టడం జరిగింది. అన్నా క్యాంటీన్ నిర్వహణకు గాను కృత్తివెన్ను మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన రావూరి తాతాజీ పదివేల రూపాయలను విరాళంగా పెడన శాసనసభ్యులు కాగితకు మరియు మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు బాల సౌరి నకు అందచేయడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు జ్ఞాపకార్థం నిమిత్తం పేదల కడుపు నింపేందుకు ప్రభుత్వం చేపట్టిన ఈ పథకం ఉన్నతమైనదని తెలిపారు. బాలశౌరి మాట్లాడుతూ పేదల కడుపు కొట్టే పార్టీ వైసీపీ అని, ఆ పేదల ఆకలి కేకలను అర్థం చేసుకొని పేదల కడుపు నింపే పార్టీ తెలుగుదేశం అని... ఆ ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం ఒక పుణ్యకార్యం లా తమ పార్టీ, మరియు ఉమ్మడి ప్రభుత్వం నిర్వహిస్తున్నదని ఆయన తెలిపారు. అటువంటి పుణ్యకార్యంలో తన వంతు సాయం చేసిన రావూరి తాతాజీని కృష్ణ ప్రసాద్ మరియు బాలశౌరి లతో పాటు పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో మండలం నుంచి కృత్తివెన్ను మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఒడుగు తులసిరావు, మాజీ డిసి అధ్యక్షులు నెక్కంటి విజయభాస్కర్ రావు, యాదం రెడ్డి,ఏడుకొండలు, లక్ష్మీపురం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పులగం నాగభూషణం, లక్ష్మీపురం గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు పులగం శ్రీను, శీతాల తాతాజీ, కొప్పినేని ఆదిశేష తదితరులు పాల్గొనడం జరిగింది.

# స్వాతంత్ర్య సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఆఖరి ఘట్టం పాత్రలో బి యస్ నారాయణరెడ్డి



**గిద్దలూరు,ఆగష్టు 16 (వార్తాప్రభ) :** ప్రకాశం జిల్లా, గిద్దలూరు మండలం, ముళ్లపాడు గ్రామంలో ఉన్న గంజి భద్రయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రథమ స్వాతంత్ర్య సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఆఖరి ఘట్టం పాత్ర వేయడం జరిగింది. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరు మీద ఉరికంభమెక్కె పాత్ర వేయడం అదృష్టంగా భావిస్తున్నానని ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘసేవకులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారు మాట్లాడుతూ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కి భారతరత్న ఇవ్వాలనే ప్రచారంలో భాగంగా ఈ పాత్ర పోషించామని తెలిపారు. అవకాశం కల్పించినందుకు స్కూల్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు ప్రధానోపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండా లక్ష్మీదేవి దానపరుడు గంజి వీరయ్య పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు స్కూల్ చైర్మన్ లు విద్యార్ధిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పేదల ఆకలి తీర్చడానికి అన్న క్యాంటీన్లు ఎంతగానో తోడ్పడుతున్నాయి : ఎన్డీఏ కూటమి నాయకులు

● గుడివాడలో రెండో అన్న క్యాంటీన్ ప్రారంభం.. ● అన్న క్యాంటీన్లలో ఆహారం కోసం క్యూ లైన్లలో బారులు తీరుతున్న ప్రజలు..





**గుడివాడ,ఆగష్టు 16 (వార్తాప్రభ) :** పేద ప్రజలకు ఉపయోగపడే అన్నా క్యాంటీన్ లను స్వచ్ఛందంగా దాతలు ముందుకు వచ్చి ప్రోత్సహించాలని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. గుడివాడ పట్టణం ఏజీకే స్కూల్ సెంటర్లో టిడిపి రాష్ట్ర నాయకుడు కొనకల్ల బుల్లయ్య, ఎన్డీఏ పార్టీల నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు రిబ్బన్ కట్ చేసి రెండవ అన్నా క్యాంటీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రావి, టిడిపి నాయకులు ప్రజలకు అల్పాహారం వడ్డించారు.. అనంతరం టోకెన్లు కొనుక్కొని ఎన్డీఏ పార్టీల నాయకులు అన్న క్యాంటీన్ లో అల్పాహారాన్ని రుచి చూశారు. అన్న క్యాంటీన్లో అల్పాహారం తినేందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు ఉదయం నుండే క్యూ లైన్లలో బారులు తీరారు. గత జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్ లను రద్దు చేసిందని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మళ్లీ మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్న క్యాంటీన్లను పునః ప్రారంభించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. రాజకీయాలకు అతీతంగా పేదలకు మంచి జరిగే కార్యక్రమాలు ఎవరు చేపట్టిన దాన్ని రద్దు చేయక కొనసాగించడం సాగించాలనీ, లేకుంటే జగన్ మాదిరి చరిత్ర హీనులుగా మిగిలిపోతారనీ ఎన్డీఏ పార్టీల నాయకులు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలసుబ్రమణ్యం, జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, మున్సిపల్ డి.ఈ ప్రవీణ్, బిజెపి నాయకులు అంగడాల సతీష్, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, సీనియర్ టిడిపి నాయకులు డాక్టర్ గొర్జి సత్యనారాయణ, లింగం ప్రసాద్, పోలాసి ఉమా, కంచర్ల సుధాకర్, పొట్లూరి కృష్ణారావు, పలువురు టిడిపి –జనసేన –బిజెపి పార్టీల నాయకులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడ -గుల్జార్ చౌక్ మసీద్ రికార్డులు తనిఖీ చేసిన వక్స్ బోర్డ్ అధికారులు





**గుడివాడ,ఆగష్టు 16 (వార్తాప్రభ) :** స్థానిక వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద గల గుల్జార్ చౌక్ మసీద్ రికార్డులను వక్స్ బోర్డ్ అధికారులు శుక్రవారం సాయంత్రం తనిఖీలు నిర్వహించారు. మసీద్ నిధులు దుర్వినియోగం అయ్యాయంటు లోకయుక్తలో వచ్చిన ఫిర్యాదు మేరకు.. రికార్డులు తనిఖీలు చేస్తున్నామని కృష్ణాజిల్లా వక్స్ బోర్డు ఇన్స్పెక్టర్ ఎండి నూహా అలీషా విలేకర్లకు తెలియజేశారు. ఈ సందర్భంగా మజీద్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కరీం బేగ్, రజాక్ భాష, కోశాధికారి ఎండి నూర్ తమ కమిటీ బాధ్యతలు చేపట్టే నాటికి ఉన్న మసీద్ నగదు నిల్వల వివరాలను అధికారులకు తెలియజేశారు. అనంతరం కమిటీ సభ్యులు మీడియాతో మాట్లాడుతూ గత కమిటీ అధ్యక్షుడైన షేక్ ఇబ్రహీం మసీద్ కమిటీ కు చెందిన 27 దుకాణాలకు సంబంధించి, అద్దెదారుల వద్ద నుండి సుమారు 12 లక్షల వరకు గుడ్ విల్ గా నగదు వసూలు చేశారని కమిటీ సభ్యులు ఆరోపించారు. ఆ నగదును మసీద్ ఖాతాలో జమ చేయలేదని కమిటీ సభ్యులు అన్నారు. తమ కమిటీ బాధ్యతలు చేపట్టిన తర్వాత మసీదు ఖాతాలో నిధుల వివరాలు అడిగితే.. గత కమిటీ సభ్యులు లెక్కల వివరాలు తమకు చెప్పలేదని ప్రస్తుత కమిటీ సభ్యులు పేర్కొన్నారు. అధికారులు అడిగిన మేరకు తమ వద్ద ఉన్న సమాచారం ఇచ్చామని కమిటీ సభ్యులు తెలిపారు. తనిఖీల్లో వక్స్ బోర్డు ఉద్యోగి మహమ్మద్ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు నేత్ర దానము చేయించండి.. అందులుకి వెలుగునివ్వండి : కొనకళ్ళ సీతయ్య



**గుడివాడ,ఆగష్టు 16 (వార్తాప్రభ) :** కొనకళ్ళ సీతయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కొనకళ్ళ సీతయ్య గుడివాడ శుక్రవారం స్థానిక 16వ వార్డు గ్రామ నివాసి మండ సుబ్బారావు తల్లిగారైన మండ కుమారి (52) సంవత్సరాల మధ్యాహ్నం మూడు గంటలకు గుండె నొప్పి వచ్చిన.. వెంటనే కుమారుడు సుబ్బారావు పాలడుగు వెంకటరావు హాస్పిటల్ కి తీసుకెళ్ళినారు. అప్పటికి చనిపోయిన దాని డాక్టర్ గారు నిర్ధారించారు. రాత్రి 11 గంటలకు నాకు ఫోన్ చేసి మా అమ్మగారు చనిపోయినారు నేత్ర దానము చేయించండి అని చెప్పినారు. వెంటనే ఎల్ వి ప్రసాద్ హాస్పిటల్ తాడిగడప వారికి ఫోన్ చేసి చెప్పగా శుక్రవారం ఉదయం 10 గంటలకు వచ్చి టెక్నీషియన్ మహేష్ వచ్చి రెండు నేత్రాలు సేకరించారు. ఈ సందర్భంగా సీతయ్య మాట్లాడుతూ నేత్రదానంతో మరొకరికి జీవితాన్ని ప్రసాదించవచ్చున్నారు. ప్రతి ఒక్కరూ నేత్రదానంపై అవగాహన కలిగి ఉండాలని మరణాంతరం నేత్రదానికి ప్రచారం కల్పించాలన్నారు.


**IN THE COURT OF THE XIII th ADDL DISTRICT JUDGE AT VIJAYAWADA**

MVDP : 231/2021

Between :

కొడాలి హరిత మరియు ఇతరులు ------ పిటీషనర్లు

పాతం శ్రీకాంత్ మరియు ఇతరులు ------ రెస్పాండెంట్లు

**R1,** పాతం శ్రీకాంత్ S/o శ్రీనివాసరావు కారు డ్రైవరు R/o 28-92, పుట్ట రోడ్డు, యనమలకుదురు గ్రామము, పెనమలూరు మండలం, కృష్ణాజిల్లా

పై నెంబరు గల పిటీషను 1వ పిటీషనరు గారి భర్త గారు రోడ్డు ప్రమాదంలో మరణించగా, సదరు మరణం పై నష్ట పరిహారం కోరుతూ దాఖలు చేయగా సదరు 1వ రెస్పాండెంటు అయిన మీ యొక్క హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారి ఎదుట ది.22-08-2024 ఉ॥ 10.30ని॥ వాయిదా అయివున్నది. కావున మీరు ప్రత్యక్షంగా గాని, మీ లాయరు గారి ద్వారా గాని ది.22-08-2024 ఉ॥ 10.30 హాజరై మీ ఆక్షేపణలను తెలుపుకునవలెను. లేని పరోక్షంగా తీర్మానింపబడును.

(BY ORDER OF COURT)

ఇట్లు

**టి.వి. నవకుమార్**

**ఐ.మురళీ కృష్ణధర్**

న్యాయవాదులు, విజయవాడ

సెల్ నెం : 9246474096



**మొదటి అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, విజయవాడ**

O.S. No.96/2021

తాడిశెట్టి దుర్గారావు ---- పిటీషనరు

మరియు

కొమ్మూరి తులసి కృష్ణ ---- ప్రతివాది

**To**

కొమ్మూరి తులసికృష్ణ,
9-41-127, పోతినవారి సందు
కొత్తపేట, విజయవాడ-1

ఈ కేసులో ప్రతివాది హాజరు నిమిత్తం ది.21-08-2024న వాయిదా అయివున్నది. కావున ప్రతివాది అయిన మీరు ది.21-08-2024న ఉదయం 10.30గం॥లకు పైన తెలిపిన శ్రీ కోర్టు నందు హాజరు కాగలరు. లేనిచో సదరు కేసు తమ పరోక్షముగా తీర్మానించబడును.

ఇట్లు

**బి.వివేకానందమూర్తి**

న్యాయవాది

టెలిఫోన్ కాలనీ, భవానీపురం,

విజయవాడ - 520012

విజయవాడ
ది.05-08-2024



Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188